ప్రజాశక్తి

శుక్రవారం 18 జులై 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మిర్చియార్డుపై ప్రతిష్టంభన

కమిటీ ఎంపికపై కొలిక్కిరాని కసరత్తు - ఒకేరోజు ఏడు యార్డులకు కమిటీలను ప్రకటించిన సిఎం చంద్రబాబు

ఏడు యార్డులకు ప్రకటించిన చైర్మన్ల వివరాలు

చిలకలూరిపేట	షేక్ కరీముల్లా
గురజాల	బెల్లంకొండ బ్రహ్మవతి
క్రోసూరు	షేక్ జరీనా
మాచర్ల	రాజబోయిన మల్లేశ్వరి
ఫిరంగిపురం	తడపర్తి కేశవరావు
పొన్నూరు	పటాన్ రిజ్వానా
తాడికొండ	నీలాల ధనలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఒకేరోజు ఏడు యార్డులకు కమిటీలను ప్రకటించిన సిఎం చంద్రబాబు గుంటూరు మిర్చి యార్డుపై నిర్ణయం తీసుకోలేదు. కూటమి నేతల మధ్య ఐక్యత రాకపోవడం వల్ల గుంటూరు యార్డుకు కమిటీని ఖరారవ్వలేదు. ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ యార్డుగా కొనసాగుతున్న మిర్చి యార్డులో ఏటా రూ.6 వేల కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయి. మిర్చి యార్డుకు అనుబంధంగా మరో రూ.4 వేల కోట్ల వరకు వ్యాపారం జరుగుతుంది. ఈ యార్డుకు కమిటీకి కూటమి నేతల మధ్య గట్టి పోటీ నెలకొంది. ప్రధానంగా టిడిపిలో గుంటూరు నగర నాయకులు ముత్తినేని రాజేష్, సుఖవాసి శ్రీనివాసరావు, కనపర్తి శ్రీనివాసరావు, ఉగ్గిరాల శీతారామయ్య, వెన్నా సాంబశివారెడ్డితో పాటు జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు తదితరులు పోటీ పడుతున్నారు. కేంద్రం మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, నశీర్ అహ్మద్ ఒక్కొక్కరు ఒక్కొరికి సిఫార్సు లేఖలిచ్చారని ప్రచారమవుతోంది. దీంతో ఏకాభిప్రాయం రాక సిఎం చంద్రబాబు ఏటూ తేల్చడం లేదని టిడిపి సీనియర్ నాయకులు చెబుతున్నారు.

గుంటూరు మిర్చి యార్డులో గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విజిలెన్సు విచారణకు ఆదేశించగా రూ.300 కోట్ల వరకు అక్రమాలు జరిగాయని విజిలెన్సు అధికారులు నిర్ధారించారు. ఈ అక్రమాలపై దాదాపు ఆరు నెలలుగా ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం కమిటీ లేకపోవడంతో అధికారులే అవినీతి అక్రమాలు కొనసాగిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని టిడిపి నాయకులు వాపోతున్నారు. మరోవైపు నూతన పాలకవర్గ నియామకంలో ఆలస్యంపై మూడు నియోజకవర్గాల నాయకుల్లో అసంతృప్తి నెలకొంది. కులాల సమీకరణ, కూటమిలో కూర్పు నేపథ్యంలో ఈ యార్డుకు పాలక మండలి నియామకంలో జాప్యమవుతోందని తెలిసింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 23 యార్డులు ఉండగా ఇప్పటికే దశలవారీగా 14 యార్డులకు నియమాకాలు జరిగాయి. గుంటూరు మినహా మిగతా ఏడు యార్డులకు గురువారం చైర్మన్లను ఎంపిక చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన 66 మార్కెట్ యార్డుల చైర్మన్ల ఎంపికలో సామాజిక సమీకరణకు ప్రాధాన్యమిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోపాటు మహిళలకు కూడా 50 శాతం పదవులను కేటాయించారు. దీంతో జిల్లాలో ఏడు యార్డులలో నాలుగు యార్డులకు మహిళలు చైర్‌పర్సన్లుగా నియమితులయ్యారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

తొలి అడుగు ఒక తప్పటడుగు

- **ప్రజలపై భారాల విషయంలో కూటమి, వైసిపి ఒకేదారి**
- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు**
- **అందుబాటులో లేని యూరియా - అరకొరగా పొగాకు కొనుగోళ్లు : సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య**

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కేవలం ప్రచార ఆర్భాటం కోసమే కుటమి ప్రభుత్వం 'సుపరిపాలనలో తొలి అడుగు' అంటూ ప్రచారం చేసుకుంటోందని, అది ఒక తప్పటడుగని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు విమర్శించారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ అధ్యక్షతన గురువారం జరిగింది. బాబూరావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో విఫలమైన కూటమి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, విద్యుత్ ఛార్జీల పెంపు విషయంలో మరింత మోసపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఒకవైపు ఛార్జీలు పెంచుతూ మరోవైపు రూ.450 కోట్ల సర్దుబాటు చార్జీలు వెనక్కి ఇస్తున్నామని బూటకపు మాటలు చెబుతున్నారని అన్నారు. ఈ ఏడాది కాలంలో 4 రకాల సర్దుబాటు చార్జీల పేరిట రూ.15,485 కోట్లతో పాటు యూనిట్‌కు అదనంగా 40 పైసలు లెక్కన రూ.2787 కోట్లు వసూలు చేశారని తెలిపారు. స్మార్ట్ మీటర్ల ప్రక్రియను మోడీ ఆదేశించగా జగన్మోహన్‌రెడ్డి సంతకాలు చేశారని, కూటమి ప్రభుత్వం 2లో

అధిక దిగుబడినిచ్చే పద్ధతులు పాటించాలి

- **అన్నీ తెలుసనే ఆలోచనన నుండి రైతులు బయటకు రావాలి**
- **నడికుడి కిసాన్ మేళాలో మంత్రి రవికుమార్, ఎంపీ, ఎమ్మెల్యే**

రైతులను సత్కరిస్తున్న మంత్రి రవికుమార్ తదితరులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజే 45 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేస్తూ తొలి సంతకం చేశానని, అనంతరం మరో 25 వేల కనెక్షన్లు మంజూరు చేశానని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. దాచేపల్లి మండలం నడికుడిలో గురువారం కిసాన్ మేళా నిర్వహించారు. అధునాతన వ్యవసాయ పరికరాలు, డ్రోన్లు, సాగు యంత్రాలు, పనిముట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి రవికుమార్ మాట్లాడుతూ వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. నల్లబర్లీ పొగాకును కొనడానికి కంపెనీలు ముందుకు రాకపోవడంతో ప్రభుత్వమే కొంటోందని, ఇందుకు రూ.270 కోట్లను సిఎం కేటాయించారని చెప్పారు. కోకో, మామిడి రైతులకు అదనపు మద్దతు ధరతో ప్రభుత్వం ఆదుకుందన్నారు. తక్కువ ఖర్చుతో అధిక 2లో

పొగాకు కొనడం లేదని దహనం

గోలి గ్రామంలో రైతుల నిరసన

ప్రజాశక్తి - రెంటచింతల

వందల ఎకరాల్లో పొగాకును సాగు చేసి, రూ.లక్షల పెట్టుబడులు పెట్టగా ఇప్పుడు పొగాకును కొనడంలేదని మండలంలోని గోలి గ్రామం రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెల్లబర్లీ పొగాకును గురువారం దహనం చేసి నిరసన తెలిపారు. రైతులు పత్తి, మిర్చికి ప్రత్యామ్నాయంగా 2లో

చానాళ్లకు వాన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. దాదాపు నెల రోజుల తరువాత వర్షం కురవడంతో ప్రజలు సేదతీరారు. 20 రోజులుగా తీవ్రమైన వేడిగాలులు, ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. బంగాళాఖాతంలో ఉపరితల అవర్తనం ఏర్పడటంతో రెండు జిల్లాల పరిధిలో గురువారం వర్షం కురిసింది. శుక్ర, శనివార్లాల్లో కూడా ఒక మోస్తరుగా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కనీసం నాలుగైదు రోజులు వర్షాలు కురిస్తే వాతావరణంలో మార్పు వస్తుందని, వేడిగాలులు, ఉక్కపోత తగ్గుతాయని ప్రజలు భావిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం తాడేపల్లి, మంగళగిరి, తాడికొండ, గుంటూరు, పెదకాకాని, చేబ్రోలు, పొన్నూరు,.తెనాలి, మేడికొండూరు, అమరావతి, సత్తెనపల్లి, ముప్పాళ్ల, చిలకలూరిపేట తదితర ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కొన్ని మండలాల్లో జల్లులు పడ్డాయి. భారీ వర్షం కురిసిన ప్రాంతాల్లో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. సాయంత్రం వేళ వర్షం కురవడం వల్ల పలు ప్రాంతాల్లో పాఠశాలల నుంచి ఇళ్లకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఇబ్బంది పడ్డారు. వర్షం మరికొన్ని రోజులు కొనసాగితే ఖరీఫ్ సాగుకు అవకాశం ఏర్పడుతుందని భావిస్తున్నారు.

పెదకూరపాడులో వాననీరు..

వరి, పత్తి సాగుపై ఈ నెలాఖరుకు స్పష్టత

కల్తీ ఎరువులు, పురుగుమందుల నివారణే లక్ష్యం : డిఎఒ

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో 2025 ఖరీఫ్ సీజన్‌లో ఎరువులు, పురుగు మందుల లభ్యత, తయారీదారులు, టోకువర్తకులు పాటించాల్సిన నిబంధనలపై స్థానిక కృషి భవన్‌లో జిల్లా వ్యవసాయాధికారి అయితా నాగేశ్వరరావు గురువారం సమీక్షించారు. ఈనెల చివరి వారానికి వరి, పత్తిసాగుపై స్పష్టత వస్తుందన్నారు. ఈ సీజన్‌కు కావాల్సిన ఎరువులు ఇప్పటికే అందుబాటులోకి 2లో

సమావేశంలో మాట్లాడుతున్న డిఎఒ నాగేశ్వరరావు

స్వచ్ఛ లీగ్ సిటీస్ అవార్డు అందుకున్న మేయర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ 2024-25' పోటీల్లో గుంటూరు నగరపాలక సంస్థకు లభించిన అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి మేయర్ కోవెలమూడి రవీంద్ర స్వీకరించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, గుంటూరు కమిషనర్ 2లో

అధిక దిగుబడినిచ్చే పద్ధతులు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

దిగుబడినిచ్చే పద్ధతులు అనుసరించాలని, సబ్సిడీపై అందించే ఆధునిక వ్యవసాయ పరికరాలు, యంత్రాలు, పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని జగన్మోహన్‌రెడ్డి కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టిడిపి పాలకవర్గం సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రైతులు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకుని, ఉత్పత్తి పెంచి, అధిక రాబడులు పొందాలన్నారు. కొత్తగా తెలుసుకోవాల్సింది ఏముంది? అనే ఆలోచన నుంచి రైతులు బయటికి రావాలన్నారు. ఇదిలా ఉండగా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, ఉద్యాన, ప్రకృతి వ్యవసాయం, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, అటవీ శాఖ వంటి 12 రకాల శాఖలు స్టాళ్ళు ఏర్పాటు చేశాయి. బ్యాంకర్లు, డ్రోన్, విత్తన, పెస్టిసైడ్, పనిముట్లు, వాహనాల తయారీ సంస్థలు వందకు పైగా స్టాళ్ళు ఏర్పాటు చేశాయి. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, పిడుగురాళ్ల మండల వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ దేవరాయలు, ఇతర అధికారులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వరి, పత్తి సాగుపై ఈ నెలాఖరుకు స్పష్టత

(మొదటి పేజీ తరువాయి)

తేచ్చామన్నారు. వ్యవసాయాధికారులు అందరూ అందుబాటులో ఉన్న ఎరువులు, పురుగుమందుల నాణ్యత నిర్ధారణ, నమూనాలు సేకరిస్తారని, కల్తీ ఎరువులు, పురుగుమందులు చలామణి నివారించటమే వ్యవసాయ శాఖ ప్రధాన లక్ష్యమని చెప్పారు. కల్తీ ఎరువులు, పురుగుమందులు విక్రయించాలని చూస్తే క్రిమినల్ కేసుల నమోదుకు వెనకాడబోమని స్పష్టం చేశారు. అధిక ధరలకు ఎరువులు, పురుగు మందులు అమ్మటం, అవసరంలేని పురుగు మందులను రైతులకు అమ్మజూపటం వంటి చర్యలను ఉపేక్షించబోమని అన్నారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా ఇటువంటి చర్యలను సమర్ధవంతంగా నిరోధిస్తామన్నారు. నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు రైతులుక అందుబాటులో ఉండేలా వ్యవసాయశాఖకు సహకారం అందించాలని వ్యాపారులను కోరారు. సమావేశంలో గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.మోహనరావు, జిల్లాలోని ఎరువులు, పురుగుమందుల తయారీదారులు, టోకు వర్తకులు పాల్గొన్నారు.

పొగాకు కొనడం లేదని దహనం

(మొదటి పేజీ తరువాయి)

గతేడాది పొగాకును సాగు చేశారు. మిట్టగుడిపాడు, గోలి, పసర్లపాడు, తుమ్మకోట తదితర గ్రామాల్లో 40 ఏళ్ల తర్వాత సుమారు 170 ఎకరాల్లో సాగు చేశారు. రైతుల నుండి పొగాకును క్వింటాళ్ రూ.15 వేలకు కొనేలా బయ్యర్లు బాండ్లను ఇచ్చారు. మొదట కొంత పొగాకును ఎండబెట్టి పేరేచర్ల, చిలకలూరిపేటకు తీసుకువెళ్లి విక్రయించగా వివిధ రకాల సాకులు చెప్పి క్వింటాళ్‌కు రూ.9 వేలే ఇచ్చారు. కనీసం బాండ్లు ఇచ్చిన బయ్యర్లయినా కొంటారనుకుంటే వారూ గ్రామాలవైపు కన్నెత్తి చూడ్డం లేదు. ఫోన్లు చేసినా స్పందించడం లేదు. తన వద్ద 18 క్వింటాళ్ల పొగాకు ఉందని, ఖరీఫ్ సీజన్ ఆరంభమైనా పెట్టుబడుల కోసం డబ్బుల్లేవని గోలి గ్రామానికి చెందిన ఆదిమల్ల మణికంఠ, శివశంకర్ వాపోయారు. తమ వద్ద ఉన్న పొగాకు నిల్వలను కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, పల్నాడు కలెక్టర్, పొగాకు బోర్డు ఉన్నతాధికారులకు విన్నవించినా కొనడం లేదని రైతులు ఆవేదనకు గురవుతున్నారు.

బిఎస్ఎన్ఎల్ సేవలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డులు, రీచార్జ్, మొబైల్, ఎఫ్‌టిటిహెచ్ సేవల విస్తరణకు బిజినెస్ అసోసియేట్స్ నియమిస్తున్నట్టు జనరల్ మేనేజర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆకర్షణీయ కమీషన్, రెగులర్ ఇనెంటివ్లు, ఖర్చులేకుండా స్వతంత్రంగా పని చేసే అవకాశం ఇస్తామన్నారు. కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత, ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు–2, అలాగే రూ. 100 నాన్ జుడీషియల్ స్టాంపు పేపర్ ఇవ్వాలన్నారు. వివరాలకు ఎజిఎంను కలవాలని సూచించారు.

తొలి అడుగు ఒక తప్పటడుగు

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేస్తోందని, రాష్ట్రంలో ఇప్పటికే 2 కోట్లకు పైగా స్మార్ట్ మీటర్లు బిగించారని అన్నారు. రానున్న కాలంలో విద్యుత్ రంగాన్ని అదాని చేతిలో పెట్టి ధరలు విపరీతంగా పెంచేందుకు అదాని స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారన్నారు. ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని జగన్ ప్రభుత్వం తెచ్చిందని, కూటమి కొనసాగిస్తోందని, రిజిస్ట్రేషన్ చార్జీలు పేరుతో ఆరు పైసలుగా ఉన్న పన్నులను రూపాయి చేశారని అన్నారు. వీటికీ మూలం మోడీ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నా నిర్లక్ష్యం చేస్తోందన్నారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ ఏ పంటకూ మద్దతు ధర లేక రైతులు ఆందోళనలో ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయన్నారు. యూరియా అందుబాటులో లేక ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతుల వద్ద 85 లక్షల క్వింటాళ్లు పొగాకు ఉండగా 25 లక్షల క్వింటాళ్లే కొన్నారని, అధికార పార్టీకి చెందిన వారి వద్దే పొగాకును కొంటున్నారని అన్నారు. పంటల మద్దతు ధరల కోసం రూ.800 కోట్లు కేటాయించామని చెబుతున్నా ఆచరణలో అమలు కాలేదన్నారు. పరిశ్రమల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల ఎకరాలు కంపెనీలకు తక్కువ ధరకే ఇస్తున్నారని, జగన్మోహన్‌రెడ్డి సన్నిహితుడైన సత్యసాయి ఎలక్ట్రికల్స్ అధినేతకు భూములు కట్టబెట్టారని విమర్శించారు. బనకచర్ల, పోలవరం వంటి భారీ ప్రాజెక్టుల పేరుతో కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వం పల్నాడు నుండి రాయలసీమ వరకు ఉన్న చిన్న చిన్న ప్రాజెక్టులు పూర్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేస్తున్నామని చెబుతూనే కొనుగోలు కేంద్రాల వద్ద రోజుకు 200 క్వింటాళ్లకు మించి కొనడం లేదని, ఇప్పటి వరకు 20 శాతం కూడా కొనలేదని తెలిపారు. వర్షాలు కురిస్తే పొగాకు దెబ్బతినే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలు పెంచి మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పల్నాడు ప్రాంతంలో కంది అధికంగా సాగు చేశారని, రూ.7500 మద్దతు ధర ఉన్నా రూ.5 వేలకు మించి వ్యాపారులు కొనడం లేదని తెలిపారు. కౌల్దార్లందరికీ గుర్తించి అన్నదాత సుఖీభవ పథకాన్ని వానిరి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, ఏపూరి గోపాలరావు, జి.రవిబాబు, నాయకులు డి.శివకుమారి, డి.విమల, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, బి.మహేష్, పి.మహేష్ పాల్గొన్నారు.

రేపు నందివెలుగు ఫ్లైఓవర్ పనులు పున:ప్రారంభం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు– నందివెలుగు మార్గంలో ఉన్న ఆర్‌వోబి పనులను ఈ నెల 19వ తేదీన ప్రారంభించినట్లు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ వెల్లడించారు. గురువారం సాయంత్రం పార్టీ నాయకులతో కలిసి నందివెలుగు ఫ్లై ఓవర్ బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ 2014 –19 మధ్య రూ.27 కోట్లతో అప్పటి తెలుగుదేశం పార్టీ నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టిందని తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఐదేళ్లపాటు తట్టమట్టి కూడా వేయకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. నందివెలుగు బ్రిడ్జి నిర్మాణం కోసం తాము అనేక పోరాటాలు చేసినప్పటికీ అప్పటి గత ప్రభుత్వం స్పందించలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక నాయకుల సహకారంతో నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు సాధించుకోగలిగామని వెల్లడించారు. నిర్మాణ పనులు ప్రారంభించి. ఆరు నెలల కాలంలోనే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. నందివెలుగు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో ఎన్నో ఇబ్బందులు ఉన్నా సహకరించిన పాత గుంటూరు వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

సిఎంను కలిసిన ఎమ్మెల్యే రామాంజనేయులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు: సిఎం చంద్రబాబును రాష్ట్ర సచివాలయంలో ఎమ్మెల్యే బి.రామాంజనేయులు కలిసి నియోజవర్గంలోని అభివృద్ధి పనులు, పొగాకు రైతుల సమస్యలపై విన్నవించారు. గుంటూరు ఛానల్ పొడిగింపు, కొత్త మల్లాయపాలెంలో ఎకనామికల్ హబ్, పాత మద్రాస్ రోడ్డు నాలుగు లైన్ల విస్తరణ, ఇఎస్ఐ హాస్పిటల్, ఆయుష్ హాస్పిటల్, సాగు, తాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. మెగా జాబ్ మేళా ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం, ప్రత్తిపాడు మండల కేంద్రంలో అన్నా క్యాంటీన్, ముస్లిములకు కమ్యూనిటీ హాల్ వంటివి చేపట్టాలని కోరారు.

గిరిజన విద్యార్థులకు అండగా రెవెన్యూ శాఖ

ప్రజాశక్తి - తెనాలిరూరల్

అంగలకుదురు గ్రామంలో ముక్తి గిరిజన పాఠశాల విద్యార్థులకు తెనాలి తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ గురువారం ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ముక్తి పాఠశాల ఉపాధ్యాయ బలందం అద్వర్యంలో రెవిన్యూ బలందం తరపున చేయుతనిచ్చినట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మేకల లక్ష్మీనారాయణ, పాఠశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

క్లాప్ మిత్రలకు యూనిఫామ్ పంపిణీ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండల పరిధిలోని తుమ్మలపాలెం (సుప్రీం ఎల్‌టిసి) గ్రామ పంచాయతీలో క్లాప్ మిత్రలకు గురువారం చెత్త సంపద కేంద్రం వద్ద డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు యూనిఫామ్, గ్లౌజ్ సెట్ కిట్, సోప్,కొబ్బరి నూనె, కిట్ క్లాప్ మిత్రలకు అందజేశారు. అనంతరం తుమ్మలపాలెం గ్రామంలోని షాప్‌ల వద్ద తిరిగి చెత్త బయట వేయకూడదని, డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకొని అందులో వేయాలని సూచించారు. షాపుల వద్ద చెత్త అవగాహన బ్యానర్లు ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఖాజా, పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాజా వలి, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

స్వచ్ఛ లీగ్ సిటీస్ అవార్డు అందుకున్న మేయర్

(మొదటి పేజీ తరువాయి)

పి.శ్రీనివాసులు గురువారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ ఢిల్లీ నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ జాతీయ స్థాయిలో గుంటూరు ఖ్యాతిని చాటడంలో కృషి చేసిన నగరపాలక సంస్థ ప్రజారోగ్య కార్మికులు, అధికారులు, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నగరాలు, పట్టణాల్లో స్వచ్ఛత పెంపొందిం చేందుకు 2014 నుండి కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులను ప్రకటిస్తోందని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ఏర్పాటు చేసి పదేళ్లయిన సందర్భంగా గతంలో ర్యాంక్‌లు వచ్చి, ప్రస్తుతం స్వచ్ఛత ప్రమాణాల్లో ఉన్నత స్థానంలో నిలిచిన 23 నగరాలను సూపర్ స్వచ్ఛ లీగ్ నగరాలుగా ప్రకటించారని, వాటిలో 3 నుండి 10 లక్షల జనాభా లోపు నగరాల్లో గుంటూరు నిలిచిందని తెలిపారు. 5 స్టార్ రేటింగ్‌తో ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ సాధించామని, రానున్న కాలంలో తడి, పొడి వ్యర్థాలను వేరువేరుగా పక్కాగా సేకరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, పారిశుధ్యంపై బహుళ అవగాహన కార్యక్రమాలు, విద్యార్థుల భాగస్వామ్యం ద్వారా గుంటూరును దేశంలోనే క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

రైతులకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తా

ఇక్కుర్రు పిఎసిఎస్ ఛైర్మన్‌గా కొల్లి వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇక్కుర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గా గురువారం కొల్లి వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ సకాలంలో రుణాలు, ఎరువులు, సంఘం ద్వారా లభించే రాయితీలు సకాలంలో అందజేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. సహకార సంఘాల ద్వారా అందుతున్న రాయితీలు, సేవలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. వెంకటేశ్వర్లుకు నరసరావుపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ బి.పేరయ్య, ఇప్పటివరకు ఇన్‌ఛార్జిగా పని చేసిన డి.రవి కుమార్, సంఘ సిఇఒ కంటు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కె.శ్రీనివాసరావు, కె.రమేష్, ఎన్.గిరిధర్, యు.రాఘవ సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల మార్పులపై రాజకీయ పార్టీలతో సమావేశం

ప్రజాశక్తి - గుంటూరు

పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనల అమలుకు చర్యలు తీసుకుంటామని పశ్చిమ నియోజకవర్గం ఈఆర్ఓ, జిఎంసి ఇన్‌చార్జి కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. గురువారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని అదనపు కమిషనర్ చాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో 1200 మందికి మించి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలకు, అదే ప్రాంతంలో మరొక కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా కేంద్రాల ఏర్పాటుపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి సూచనలు తీసుకున్నామని, వాటిని నిబంధనల మేరకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పేర్లు, చిరునామాలు మార్పులు ఉంటే వాటిని కూడా తమ దఅష్టికి తీసుకురావచ్చని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్‌ఓలు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సూరజ్‌కుమార్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ పద్మనాభరావు, బిజెపి నుండి రామకఅష్ణ, బిఎస్‌పి నుండి సిహెచ్.వాసు, కాంగ్రెస్ నుండి బి.సునీల్ కుమార్, ఆప్ నుండి టి.సేవా కుమార్, జనసేన నుండి సిహెచ్.రామవెంకటత్రినాద్ పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు రూ.10 వేలు అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న షేక్ మోసిన్

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణం లోని 28వ వార్డులో నివాసం ఉండే తెలుగు దేశం పార్టీ సాను భూతి పరురాలు షేక్ సైదాబీ మృతి చెందారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మా నందరెడ్డి సూచనల మేరకు మృతి చెందిన సైదాబీ భౌతిక కాయా న్ని తెలుగు యువత మాజీ అధ్యక్షులు షేక్ మోసిన్ సందర్శించి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు అందజేశారు. నివాళులర్పించిన వారిలో నాగుర్ బాషా, పెద్దబద్రు, ముజఫర్, సుభాని, షరీఫ్, అమీర్ బాషా, కధీర్ ఉన్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్టు

పోలీసుల అదుపులో అంబటి వేలంగి రాజు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మాయమాటలు చెప్పి నిరుద్యోగులను మోసగిస్తున్న ముఠా సభ్యులను మంగళగిరి గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన ఘటనలో వ్యక్తిని అరెస్టు చేసినట్లు మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట తెలిపారు. మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి నిరుద్యోగుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసిన ఘటనలో మొదటి నిందితుడు అంబటి వేలంగిని రాజుని మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ అదుపులోకి తీసుకున్నారు. మంగళగిరి పట్టణానికి చెందిన మిరియాల శ్రీనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అంబటి వేలంగిని రాజు, అతని భార్య, రెండో నిందితుడు అంబటి అనూష, మూడవ నిందితుడు వారి మేనల్లుడు అభి నిరుద్యోగుల నుండి రూ. 12 లక్షలు నగదు తీసుకొని ఆ తరువాత నకిలీ నియామక పత్రాలు వారికి అందజేశారని తెలిసింది. ఫిర్యాదుదారుడైన మిరియాల త్రినాధ్ గతంలో డెలివరీబాయ్‌గా పని చేసేవాడు. ఆ సమయంలో ఎయిమ్స్ హాస్పిటల్‌లో పనిచేసే అనూష తన భర్త వేలంగిని రాజు ఎయిమ్‌లో హెచ్ఆర్ మేనేజర్ అని చెప్పి రూ. 2లక్షల చెల్లిస్తే డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. త్రినాధ్ మిత్రులు కూడా డబ్బులు చెల్లించారన్నారు. ఎయిమ్స్‌లో శిక్షణ పేరుతో హాస్పటల్ రూములో బయట ఉండి గమనించమని చెప్పి మోసం చేశారని చెప్పారు. బాధితులు డబ్బులు అడుగగా మాయ మాటలు చెప్పి తప్పించుకునేవారు. బాధితుల్లో ఒకరు అంబటి వేలంగిని రాజు త్రినాథ్ జేబులో నుంచి బలవంతంగా రూ.2వేలు లాక్కోవడంతో త్రినాథ్ తల్లి వెలంగిని రాజు ఇంటికి వెళ్లి డబ్బు ఎందుకు లాక్కున్నారని అడుగగా అసభ్య పదజాలంతో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసు పెడతామని బెదిరింపులకు పాల్పడ్డారని ఆయన తెలిపారు. అంబటి వేలంగి రాజును అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ.2వేలు సీజ్ చేశామని ఎస్సై వెంకట్ తెలిపారు. రెండవ ముద్దాయి అంబటి అనూష, మూడవ ముద్దాయి అభి పరారీలో ఉన్నట్లు ఆయన తెలియ జేశారు. ఎవరైనా వ్యక్తులు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పినప్పుడు అమాయకంగా మోసపోవద్దని ఆయన హెచ్చరించారు.

గేదెను ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గేదెని గుద్దుకుని గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రత్తిపాడు పోలీసుల వివరాల ప్రకా రం ప్రత్తిపాడు గ్రామా నికి చెందిన షేక్‌అన్సార్ గుంటూరులో బీరువా లు తయారు చేసే కంపెనీలో పని చేస్తు జీవనం సాగిస్తున్నారు. తన మోటార్ సైకిల్‌పై గుంటూరు పనికి వెళ్ళి తిరిగి రాత్రికి ఇంటికి వస్తుండగా బుధవారం రాత్రి 9 గంటల 15 నిమిషాల సమయంలో ప్రత్తిపాడు మండల పరిధిలోని కోయ వారిపాలెం వే బ్రిడ్జ్ వద్దకు వచ్చేసరికి హఠాత్తుగా గేదె రోడ్డుకి అడ్డంగా రావడం వల్ల షేక్.అన్సార్ తన వాహనాన్ని అదుపు చేయలేక గేదేను ఢీకొని మోటార్ సైకిల్‌తో పాటు కిందపడ్డాడు. సంఘటనలో తలకు బలమైన గాయాలయ్యాయి. అన్సార్ భార్య, బంధువులు అతనిని గుంటూరు ప్రభుత్వాసు పత్రికి తరలిం చారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉద యం చనిపోయరు. షేక్ అన్సార్ భార్య జకీరా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రత్తిపాడు పోలీసుస్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ రాజేష్ తెలిపారు.

ఉదయం ఎండ వేడి.. సాయంత్రం చల్లదనం..

ప్రజాశక్తి - తాడేపల్లి

మేనెల తరహాలో తాడేపల్లిలో గురువారం 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవడం, దీనికి తోడు కరెంటు కోతలతో జనం అల్లాడారు. ఎండల కారణంగా ప్రతిరోజూ ఉదయం 10 గంటలు దాటితే రోడ్లన్నీ నిర్మానుష్యం అవుతున్నాయి. ఎప్పుడూ లేని విధంగా జులైలోనూ ఎండలకు తోడు వేడి గాలులు తోడవడంతో మూగజీవాలు కూడా అల్లాడిపోతున్నాయి. సాయంత్రం నాలుగు గంటల వరకు వేడి గాలులతో ఊపిరిబిక్కిరైనా పట్టణ ప్రజలకు సాయంత్రం చల్లటి గాలులతో కాస్త ఉపశమనం లభించింది.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) COURT, NARASARAOPET
Creditors Insolvency Petition No. 10/2025

Between :
Chebrolu Kalyana Chakravarthi
.... Petitioner / Creditor
AND
1) Potti Somanadh
2) Nandyala Narasimha Reddy
.... Respondents / Debtors

పై నెంబరు ఐ.పి. దావాలో పిటీషనర్ ఇందలి రెస్పాండెంట్లపై క్రెడిటార్ ఐ.పి. దాఖలు చేసి సదరు పిటీషనర్ తనకు రావలసిన బాకీ ఒకటవ ప్రతివాది నుండి రాబట్టుకొనుటకు దాఖలు చేసివున్నారు. సదరు ఐ.పి.పై ఎవరికైనా ఆక్షేపణలున్న యెడల పై కోర్టువారి ఎదుట ది. 26-8-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 26-8-2025

ఇట్లు
కె.బుచ్చిదంతాచారి
న్యాయవాది,
నరసరావుపేట.
సెల్ నెం : 94416 55377

మహారాజశ్రీ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్), గురజాల వారి కోర్టు నందు
I.P. No. 26/2025

బిట్వీన్ :
కూరాకుల వెంకయ్య .... పిటీషనర్
మరియు
షేక్ అబ్దుల్ గఫార్ వగైరాలు .... రెస్పాండెంట్స్
టు :
1) షేక్ అబ్దుల్ గఫార్, తండ్రి : లాల్ అహ్మద్, 33 సం॥లు, వ్యాపారం, నివాసం : ఇంటి నెం. 15-1-625, 3వ వార్డు, 1వ లైన్, నెహ్రూనగర్, మాచర్ల టౌన్ & మండలం, పల్నాడుజిల్లా - 522426
2) గొబ్బూరి శ్రీనివాసరావు, తండ్రి : వెంకట నారాయణ, 29 సం॥లు, వ్యాపారం, నివాసం : ఇంటి నెం.3-9, జమ్మలమడక, మాచర్ల మండలం, పల్నాడుజిలా - 522426
3) ఏలూరి వెంకట నాగసాయి కుమార్, తండ్రి : నారాయణమూర్తి, 35 సం॥లు, వ్యాపారం, నివాసం : ఇంటి నెం.2-28, మెయిన్‌రోడ్డు, జానపాడు గ్రామం, పిడుగురాళ్ళ మండలం - 522413
4) పండుగ మంగమ్మ, భర్త: శ్రీను, 45 సం॥లు, వ్యాపారం, నివాసం : న్యూ మర్లగడ్డ తండా, రాజన్నగూడెం, నిడమానూరు మండలం, వెనిగండ్ల, నల్గొండజిల్లా, తెలంగాణ-508278, నిడమానూరు JCJC
5) The Official Receiver కోర్టు బిల్డింగ్స్, గుంటూరు.

పై నెంబరు ఐ.పి. మీ అందరిపై దాఖలు చేయబడి పిటీషనర్‌ను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పిటీషన్ వేయగా శ్రీ కోర్టువారు రెస్పాండెంట్లు అయిన మీ అందరికీ జనరల్ నోటీసుల నిమిత్తం ఆర్డరు వేసినందున ది. 6-8-2025 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ శ్రీ కోర్టువారిఎదుట హాజరై మీ ఆక్షేపణ లను తెలియజేయగలరు. లేనిచో మీ పరోక్ష మందు పై పిటీషన్ తీర్మానించబడునని తెలియజేయటమైనది.

వాయిదాతేది : 6-8-2025

ఇట్లు
చల్లా రామిరెడ్డి,
ఎన్.శ్యామలాదేవి
పిటీషనర్ తరఫు న్యాయవాదులు,
గురజాల. సెల్ : 9441409796

CHANGE OF NAME

I, **YOGANANDA SAILAJA,** W/o. Ramakrishna Vada, residing at D.No: 3-29-225, Krishna Nagar Main Road, Beside Park, Guntur-522 006, Andhra Pradesh., have changed my name from the existing **YOGANANDA LAKSHMI SAILAJA** to **YOGANANDA SAILAJA** as per affidavit dated: 14/06/2025 executed in presence of Notary Public, Guntur.

శ్రీ కనిగిరి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
నోటీసు
అండర్ ఆర్డరు 20 రూలు 18 ఆర్డర్ 26 రూలు 14(1) ఆఫ్ సివిలు ప్రొసీజరల్ కోడ్
I.A.NO.1538/2024 in
FDP 04/2023 IN
O.S.NO.34/2014

మందలపు అల్లూరిరెడ్డి .. పిటీషనర్/వాది
మరియు
శ్రీ.ఊట రమణయ్య మరియు ముగ్గురు
... రెస్పాండెంట్/ప్రతివాదులు

టు,
శ్రీ.ఊట రమణయ్య,
తండ్రి: వెంకటసుబ్బయ్య,
ఇంటి నెంబర్: 1-4-29/56,
ముత్తయ్య గారి తోట,
ఇస్కాన్ టెంపుల్ దగ్గర, బరంపేట,
నరసరావుపేట, గుంటూరు జిల్లా గారికి,

పై నంబరున దావాలో శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు పత్రికా ముఖంగా ఆదేశించి ఉన్నారు. కావున మీరు తేదీ.04.08.2025 దిన ఉదయం గం.10.30కు మీరు పైకోర్టు వారి ఎదుట స్వయంగా కానీ మీలాయర్ ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున నే దావాను తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది: 04-08-2025

ఇట్లు
యం.వి.విజయ్ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
సెల్:9490729398

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No:1013/2023,
I.A.No:1014/2023,
I.A.No:1015/2023 in
O.S. No:95/2022

సయ్యద్ మస్తాన్‌వలి ...పిటీషనర్స్/ వాది
వర్సెస్
సయ్యద్ మస్తాన్‌వలి @ పెద్ద మస్తాన్‌వలి
మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

To,
R2) సయ్యద్ పెద్ద మస్తాన్ బి, భర్త సయ్యద్ మదార్ సాహెబ్(లేట్),66 సం, ముస్లిం,
R/O మంగళగిరి, మంగళగిరి పట్టణం,
గుంటూరు జిల్లా.

పై నెంబరు పిటిషన్లలో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు పంపించినను జారీ కానందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం వాయిదా తే:04-08-2025 దిఅయి ఉన్నది.కావున పై తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు //
వాయిదా తేదీ:04-08-2025

ఇట్లు
ఎస్.ఎం బాషా,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269.

శ్రీ కనిగిరి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
నోటీసు
అండర్ ఆర్డరు 26 రూలు 13 ఆఫ్ సివిలు ప్రొసీజరల్ కోడ్
I.A.NO.1539/2024 in
FDP 04/2023 In
O.S.NO.34/2014

మందలపు అల్లూరిరెడ్డి ...పిటీషనర్/వాది
మరియు
శ్రీ ఊట రమణయ్య మరియు ముగ్గురు
... రెస్పాండెంట్/ప్రతివాదులు

టు,
శ్రీ.ఊట రమణయ్య,
తండ్రి: వెంకటసుబ్బయ్య,
ఇంటి నెంబర్: 1-4-29/56,
ముత్తయ్య గారి తోట,
ఇస్కాన్ టెంపుల్ దగ్గర, బరంపేట,
నరసరావుపేట, గుంటూరు జిల్లా గారికి,

పైనంబరున దావాలో శ్రీకోర్టు వారు మీకు నోటీసులు పత్రికాముఖంగా ఆదేశించిఉన్నారు. కావున మీరు తేదీ.04-08-2025దిన ఉదయం గం.10.30కు మీరు పైకోర్టు వారి ఎదుట స్వయంగా కానీ మీ లాయర్ ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షము ననే దావాను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 04.08.2025

ఇట్లు
యం.వి.విజయ్ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
సెల్: 9490729398

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు:** **1. శ్రీ దీవీల ప్రవీణ్ కుమార్,** తండ్రి: శివ రామ కృష్ణ మూర్తి, నివాసం: ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-3, మొదటి అంతస్తు, "బాలాజీ రెసిడెన్సీ", ఉండవల్లి జి.పి., తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా. **2. శ్రీమతి వెలుగురి జ్ఞాన అలేఖ్య (సహ-దరఖాస్తుదారు),** నివాసం: ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-3, మొదటి అంతస్తు, "బాలాజీ రెసిడెన్సీ", ఉండవల్లి జి.పి., తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 32,06,068.31** (అక్షరాలా ముప్పై రెండు లక్షల ఆరు వేల అరవై ఎనిమిది రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 15.04.2025న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేదీ. 16-07-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 32,06,068.31** (అక్షరాలా ముప్పై రెండు లక్షల ఆరు వేల అరవై ఎనిమిది రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, ఉండవల్లి గ్రామం మరియు పంచాయతీ, డెమార్కేషన్ నెం. 136/1ఎ, బ్లాక్ నెం. 3 లోని డోర్ నెం. 3-497 కు సమీపంలో ఉన్న 495.20 చదరపు గజాల విస్తీర్ణం గల పెద్ద ఇంటి స్థలంలో విస్తీర్ణం 35.37 చదరపు గజాల అవిభాజ్యపు మరియు అనిశ్చితపు వాటా గల ఇంటి స్థలం మరియు విస్తీర్ణం 265.41 చదరపు గజాల పెద్ద స్థలం ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** నీలం సుబ్బరాయుడు గారి ఆస్తి, **దక్షిణం:** పంచాయతీ రోడ్డు, **పడమర:** మైల చెన్నయ్య గారి ఆస్తి, **ఉత్తరం:** వడపల్లి మాధవరావు మరియు ఇతరులు విక్రయించిన ఆస్తి.

షెడ్యూల్-బి: షెడ్యూల్-ఎ ఆస్తిలోని పెద్ద విస్తీర్ణంలో నిర్మించిన "బాలాజీ రెసిడెన్సీ" అనే గ్రూప్ హౌస్ లోని మొదటి అంతస్తులో 868.00 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, 70 చదరపు అడుగుల ఉమ్మడి ఏరియా, 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ఏరియా మరియు నీరు, డ్రైనేజీ, మార్గాలు, లిఫ్ట్, ఓపెన్ టెర్రస్ మరియు మెట్లు మొదలైన ఉమ్మడి సౌకర్యాలతో కూడిన ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-3 ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఉమ్మడి కారిడార్, **దక్షిణం:** ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-4, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** లిఫ్టులు, మెట్లు మరియు కారిడార్.

తేది: 16-07-2025 | **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

భగ్గుమంటున్న కూరగాయల ధరలు

ప్రతికూల వాతావరణంతో ధరల పెంపు

ఆందోళనలో సామాన్య కొనుగోలుదారులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఒక పక్క కూలి పనులేవ్వు. ఉపాధి, ఇతర పనులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. దానికి తోడు వ్యవసాయ సీజన్ సక్రమంగా లేదు. ఈ పరిస్థితుల్లో పచ్చడి మెతుకులు తిందామన్నా టమోటా కిలో రూ.20 నుంచి 40/50కి, పచ్చిమిర్చి రూ. 40 రూ. నుంచి 70కి చేరాయి. బీరకాయ పచ్చడి తిందామన్నా రూ.35 నుంచి ఏకంగా రూ.60 చేరింది. మిగిలిన కూరగాయలు రూ.50, 70 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. పెరిగిన ధరలకు తప్పని సరి పరిస్థితులలో కొనుగోలుదారులు తక్కువ మొత్తంలో కూర గాయలను తీసుకెళ్తున్నారు. వాతావరణ పరిస్థితి మారిన నేపథ్యంలో దిగుబడులు ఆశాజనకంగా రావటం లేదు. తాజాగా ధరలు పెరిగినట్లు వ్యాపారస్తులు చేప్తున్నారు. బహిరంగ మార్కెట్లో రూ.200లకు కిలోచొప్పున ఐదు రకాల కూరగాయలు కూడా లభించటం లేదని వాపోతున్నారు. అధికార యంత్రాంగం జోక్యం చేసుకుని ధరలు తగ్గించేందుకు ప్రయత్నం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకప్పుడు మురికిపూడి, మానుకొండువారి పాలెం, వేలూరు,

మార్కెట్లో కూరగాయలు

కావురు మండలంలో మరి కొన్ని గ్రామాల్లో విస్తారంగా ఆకు కూరలు, కాయకూరలను పండించే వారు. ఒక స్థాయిలో ఇతర పంటలతో పాటు కూరగాయల సాగుపై రైతు మొగ్గు చూపేవారు. మండలంలో గతంలో వందల ఎకరాల్లో కూర గాయల సాగు చేపట్టేవారు. పలు కారణాల వల్ల పంటలు దెబ్బతినడంతో ప్రస్తుతం కూరగాయలకు డిమాండ్ పెరిగింది. డిమాండ్‌కు తగ్గట్లుగా పంట లేకపోవటంతో ఇతర జిల్లాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వ్యాపారులు చెబుతున్నారు. దీనికి తోడు మరో 10రోజులలో ఆషాడ మాసం ముగుస్తుంది. శ్రావణమాసంలో శుభకార్యాల గురించి తెలిసిందే. పెళ్లిళ్ళ, పంక్షన్లు ఇతరత్రా కార్యక్రమాలు విరివిగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ధరలు నింగిని తాకే పరిస్థితులు నెలకున్నాయి. పదిరోజుల వ్యవధిలో కూర గాయల ధరలు రెండింతలు పెరిగాయి. చిక్కుడు కిలో రూ.60కు లభించేది. రూ. 120కు పెరిగింది. మిర్చి ధర రూ. 50 నుంచి 70/80కి, బెండకాయలు రూ. 25 నుంచి రూ. 40 వరకు, దొండకాయలు రూ. 25 నుంచి రూ. 40 వరకి వంకాయ కిలో రూ.40 నుంచి నుంచి రూ. 80, బెండకాయ కిలో రూ. 20 నుంచి రూ.40/50, బీరకాయ కిలో రూ.40 నుంచి రూ. 60కి, బీన్స్ రూ. 45 నుంచి 60 క్యాప్సికం రూ.40 నుంచి రూ.60 క్యాబిజీ పువ్వు రూ.20 రూ.30, పూదీన రూ.10 (గతంలో 20 మూడు కట్ట లిచ్చే వారు)నుంచి పుదీనా రూ.30, కొత్తిమీర 20 రూ.30, ముల క్కాడలు ఒప్పుటి రూ.5 నుంచి రూ.10, క్యారెట్ రూ. 30 మంది రూ 50లకు పెరిగాయి. బంగాళదుంపలు కిలో రూ.25, రూ.40 చేరింది. పెరిగిన ధరలను నియంత్రించాలని మహిళలు అంటున్నారు. తాజాగా పెరిగిన ధరల ఫలితంగా నలుగురు కుటుంబ సభ్యులు ఉన్న కుటుంబంలో నెలకు రూ.2వేలు వరకు కేవలం కూరగాయల కొనుగోళ్ళకు ఖర్చు చేయాలి వస్తుంది. నెల రోజుల కిందట వరకు కూర గాయల కోసం నెలకు కేవలం రూ. 800 నుంచి రూ.1000 వరకు ఖర్చు అయ్యేవనీ, ప్రస్తుతం సరుకుల ధరలతో పాటు కూరగాయల ధరలు కూడా పోటీపడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ధరల నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. శ్రావణమాసంలో ధరలు మరింత పైకి వెళ్తాయేమోనని ఆందోళన చెందుతున్నారు.

కరపత్రాలు పంపిణీ చేసిన సిపిఎం నాయకులు

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

ప్రజాశక్తి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం ఆదాని కంపెనీతో ఒప్పందాలు చేసుయిఅని ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలపై విద్యుత్తుభారాలు వేయ డాన్ని ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం రూరల్ కార్యదర్శి సయ్యద్ మోదీన్‌వల్లి అన్నారు. శుక్రవారం మునుగోడు గ్రామంలో ఇంటింటికి స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఇప్పటికే రూ.15వేలకోట్లు పాతబకాయిలు పేరుతో ప్రజలపై విద్యుత్తుభారాలు పెంపుదల చేశారని అన్నారు. ఇంటికిస్మార్ట్ మీటర్ బిగించడానికి వస్తే వద్దని తెలియపరచండి ఇంటి యజమాని పర్మిషన్ లేకుం డా

కరపత్రాల ఆవిష్కరణలో రైతు, వ్య.కా. సంఘాల నాయకులు

హనుమంతరావుపై దాడిని ఖండిస్తూ కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్రోసూరు

ప్రజా సమస్యలపై పని చేస్తున్న సిపిఎం క్రోసూరు మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావుపై తెలుగు దేశం పార్టీ మండలం అధ్యక్షులు మొగల్‌జాన్ అతని తమ్ముడు దాడి చేయ డాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు ఆధ్వర్యంలో కర పత్రాలు ఆవిష్కరించారు. దొడ్లేరు గ్రామంలో సిజిజిబి బ్యాంక్‌లో బంగారం కోల్పోయిన రైతుల సమావేశం జరిగింది. రవిబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతుల ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఎగ్గొట్టాలని చూడగా కలెక్టర్, ఎస్‌పికి ఫిర్యాదు చేయించి డబ్బులు ఇప్పించారని తెలిపారు. అమరావతి బెల్లంకొండ అడ్డరోడ్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు వల్ల గ్రామంలో ఇల్లు, ప్రహరీ, ఇళ్ల స్థలాలు కోల్పోతున్న రైతులకు నష్టం జరగకుండా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన స్పందించారన్నారు. చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంకులో బంగారం తనఖా పెట్టి అప్రైజర్ నాగార్జున అప్పటి బ్యాంక్ అధికారులు మరి కొంతమంది చేసిన మోసం వల్ల నష్టపోయిన రైతుల కు నష్టపరిహారం ఇవ్వాలని వివిధ రూపాలలో ఆందోళనలు పోరాటాలు చేపట్టగా 400మందికి నష్టపరిహారం ఇచ్చారన్నారు. గత రబీలో గ్రామంలో వరి పంటకు సాగర్ నీరు అందించడంతో రైతులకు అండగా నిలబడి పోరాటం చేశారన్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే అప్రజాస్వామీకంగా ఆటవిక సంస్కృతికి పాల్పడిన మొగల్ జాన్‌పై చర్యలు తీసుకొని పార్టీ మండల అధ్యక్షుని స్థానం నుంచి తొలగించాలని కోరారు. కార్యక్రమంలో బాధిత రైతులు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు జీవీ ఆంజనేయులు ప్రజాదర్బార్

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజాదర్బార్‌కు ప్రభుత్వ చీఫ్‌విప్, సీనియర్ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని తెలిపారు.

విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో తనిఖీ - సరుకు సీజ్

దుకాణాలు తనిఖీ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - క్రోసూరు

విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్రోసూరులోని శ్రీ లక్ష్మీనరసింహ ఎంటర్ ప్రైజెస్ విత్తనాల షాపులో అనుమతి పత్రాలు లేని కారణంగా రూ. 1,19,400 విలువ కలిగిన విత్తన అమ్మకాలను నిలుపుదల చేశారు. దొడ్లేరు గ్రామంలోని శ్రీ శ్రీనివాస ఫెర్టిలైజర్స్‌లో అనుమతి పత్రాలు లేని కారణంగా 1.2టన్నుల ఎరువులను సీజ్ చేసి ఈసి యాక్ట్ క్రింద కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల షాపు యజమానులు చట్టప్రకారం వ్యాపారాలు చేయాల్సి ఉందని, నిబంధనలను అతిక్రమించి వ్యాపారం నిర్వహించే యజమానులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ముందుస్తుగా మండల కేంద్రంలో ఉన్న అన్ని ఎరువులు పురుగుల మందు షాపులు బంద్ పాటించాయి. బంద్ వల్ల తాము ఇబ్బందులు ఎదుర్కొన్నామని రైతులు తెలిపారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అపర్ణ, సహాయ వ్యవసాయ సంచాలకులు (విత్తన పరీక్ష కేంద్రం), నెల్లూరు కన్నయ్య, మండల వ్యవసాయాధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశాల మేరకు అంతర జిల్లా కమిటీలుగా ఏర్పాటైన ఏలూరు జిల్లా కోట రామచంద్రపురం సహాయ వ్యవసాయ సహాయకులు పి.జి బుజ్జిబాబు,విజయవాడ రీజినల్ విజిలెన్స్ విభాగం ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఉమర్, సత్తెనపల్లి ముప్పాళ్ల మండలాల వ్యవసాయాధికారులు బి.సుబ్బారెడ్డి, యస్.శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు విత్తన ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా దుకాణాలలో స్టాక్ బుక్స్, బిల్లులు, ఇన్వాయిస్, భౌతిక నిల్వలు పరిశీలించారు. పురుగు మందుల స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయకుండా చేపట్టిన అమ్మకాలు నిలుపుదల చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. పురుగు మందుల విత్తనాలకు సంబంధించిన ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్ పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మణికంఠను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

బీటెక్ విద్యార్థికి సన్మానం

ప్రజాశక్తి - దుర్గి

ఇద్దరికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివి 971 మార్కులు తెచ్చుకున్న విద్యార్థి ఒప్పిచర్ల గ్రామానికి చెందిన మణికంఠను జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ వేణు గురువారం సత్కరించారు. జిల్లాకు టాపర్గా నిలిచిన విద్యార్థి మణికంఠ విఐ టి.అమరావతి క్యాంప్‌లో ఉచితంగా సీటు సంపాదించినందుకు ప్రిన్సిపాల్ అభినందించారు. లక్ష్య సాధనకై అనితరంగా కృషి చేశాడని, బీటెక్ కోర్స్ నాలుగు సంవత్సరాలు చదువుకునేందుకు ఇటీవల జరిగిన కౌన్సిలింగ్‌లో కంప్యూటర్ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ స్టార్స్ కార్యక్రమంలో భాగంగా ఉచితంగా సీడ్ సంపాదించడం కాలేజీకి గర్వకారణంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి మణికంఠను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదవాలని కోరారు. అనంతరం తల్లిదండ్రులను, మణికంఠను కాలేజీలో శాలువాలతో సత్కరించి మెమొంటోను అంద జేశారు. ఏజీఎంసి ఇన్‌చార్జి లక్ష్మీదేవి లెక్చరర్లు హరిత, వాహిని, చిరంజీవి, రామకష్ణ, హనుమాన్ నాయక్, విద్యార్థులు ఉన్నారు.

ఫణిదం పిఎసిఎస్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం ఫణిదం గ్రామంలోని పణిదం పిఎసిఎస్ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని నూతనంగా ఫణిదం సొసైటీ అధ్యక్ష పదవి చేపట్టిన యర్రగుంట్ల వెంకటేశ్వర్లు (ఎంపీ) అన్నారు. స్థానిక సహకార సంఘం భవనంలో త్రీసభ్య కమిటీ ప్రమాణస్వీకారం గురువారం నిర్వహించారు. అధ్యక్షులుగా యర్రగుంట్ల వెంకటేశ్వర్లు (ఎంపీ), సభ్యులుగా కొర్నే శ్రీనివాసరావు, గంగవరపు నవీన్ ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ వెంకటేశ్వర్లు (ఎంపీ)మాట్లాడుతూ రైతులకు ఆమోద యోగ్యమైన విధి విధానాలను సంఘం ద్వారా అమలు చేస్తామన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన పథకాలు వారికి చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. తమ నియామకానికి సహక రించిన ఎమ్మెల్యే కన్నాలక్ష్మీనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ నిమ్మగడ్డవెంకటేశ్వర్లు, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు అసిస్టెంట్ రిజిస్టర్ ఎం. వి.నరసయ్య, అమరావతి చీఫ్ మేనేజర్ ఆర్. సుధీర్, జిడిసిసి పెదకూరపాడు బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ ఎం. శ్రీనివాసరావు, పిఏసీఎస్ ఉద్యోగుల పల్నాడు జిల్లా అధ్యక్షులు, పణిదం సీఈవో ఎ. శ్రీనివాసరావు, కంప్యూటర్ ఆపరేటర్ ఎ.తిరుమల, క్లర్క్ సంఘం మల్లేశ్వరరావు, ఆర్. నాగేశ్వరరావు, ఎం. హరిబాబు, ఎన్. కృష్ణ, ఎన్. రత్తయ్య, ఎన్. లక్ష్మీనారాయణ, కె.సింహాద్రి, కంబాల హరీష్, ఆరుద్ర జగన్నాథం, కొర్నే వెంకటేష్, సి.అశోక్, ఎస్. ప్రసాద్, ఎం. గోపి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

విచారణకు హాజరైన వైసిపి నేతలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరి శంకరావు పోలీసు విచారణకు హాజరయ్యారు. గత నెలలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెంటపాళ్ళ పర్యటనలో నిబంధనలు ఉల్లంఘించారని పోలీసులు శంకరావు పై కేసు నమోదు చేశారు. పోలీసులు సమన్లు జారీ చేయటంతో విచారణకు మాజీ ఎమ్మెల్యే నంబూరి శంకరావు హాజరయ్యారు. వైసిపి నేత అంబటి మురళీకృష్ణ రూరల్ పోలీసుల ఎదుట హాజరయ్యారు.

రామచంద్ర ప్రసాద్‌కు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు గురువారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్‌ను జొన్నలగడ్డ గ్రామంలోని తన నివాసంలో పరామర్శించారు. ఆయన తండ్రి జిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ వయోభారంతో నల్ల పాటి శివరామ చంద్రశేఖర్ ఈనెల 4న అనారోగ్యంతో మృతి చెందారు. ఆ సమయంలో అమెరికా పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గురువారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. నల్లపాటి కుటుంబం నియోజకవర్గంలో టిడిపి బలో పేతానికి చేసిన కృషిని కొనియాడారు. టిడిపి నాయకులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

భారీ వర్షానికి పొంగిన వాగులు, వంకలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడులో గురువారం భారీ వర్షం కురిసింది. వ్యవసాయ భూమిలో తొలిసారిగా సరిపడినంత వర్షం కురిసింది. 6సెంటీమీటర్లు కురిసినట్లు అంచనా. వర్షంతో వాగులు వంకలు పొంగిపొర్లాయి. ముందస్తువర్షం లేకపోవడంతో పొడిదుక్కుల్లోనే ప్రత్తి విత్తనాలు కొంతమంది రైతులు నాటారు. అరగంటలోనే కుండపోత వర్షం కురిసింది.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలంలో ఈదురుగాలలతో కూడిన భారీ వర్షం కురిసింది. డ్రైనేజీలు పొంగిపొర్లడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గర్నెపూడిలో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు తీవ్రఅవస్థలు పడ్డారు. మండలంలోని రెంటపాళ్ళ కట్టమూరు, భట్లూరు ఫణిదం అబ్బూరు పెదమక్కెన గర్నెపూడి గ్రామాల్లో భారీ వర్షాలు కురిశాయి. పొలాలు పదును కావటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పత్తి సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

ఇంజనీరింగ్ కార్మికులకు జీవో 36 అమలు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఇంజనీరింగ్ కార్మికులకు జీవో 36 అమలు చేసి జీతాలు పెంచాలని సిఐటియు నాయకులు ఎం.రవి డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె గురువారం ఆరో రోజుకి చేరింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యాలను సైతం ఫణంగా పెట్టి ప్రజల ఆరోగ్యాలను, పర్యావరణాన్ని కాపాడుతున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమాత్రం సరైనది కాదని అన్నారు. మున్సిపల్ కార్మికులు రోడ్లను ఊడుస్తున్నారని, వారు అనారోగ్యం పాలవుతూ కూడా ప్రజల ఆరోగ్యం కోసం పనిచేస్తున్నారని, వారికి రక్షణ పరికరాలను సైతం సంవత్సరాల తరబడి ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు ఎం.రవి

చేస్తున్నారన్నారు. చేతులు కడుక్కునేందుకు సబ్బులు ఇవ్వమని ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన యూనిఫాం, కొబ్బరినూనె, చెప్పులు, సబ్బులు, ఐడి కార్డులు ఇవ్వడం లేదనిన్నారు. ఈఎస్ఐ కార్డులు సక్రమంగా ఇవ్వకపోవడం వల్ల అనారోగ్యం పాలైన కార్మికులు ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకొని వేల రూపాయల బిల్లులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మున్సిపల్ కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెతో ప్రజలకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతున్నా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విధి లేని పరిస్థితుల్లో మున్సిపల్ కార్మికుల సమ్మె బాట పట్టాల్సి వచ్చిందన్నారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులకు ప్రజలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. అభ్యుదయ కార్మిక సంఘం నాయకులు రాచకొండ సాంబశివరావు సమ్మెలో ఉన్న మున్సిపల్ కార్మికులకు సంఘీభావం తెలిపారు కార్మికుల న్యాయమైన ఆందోళనకు మద్దతుగా నిలబడతామని అన్నారు ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.బాబు, ఓ.రామారావు, టి.ఆదిలక్ష్మి, కె.కోటేశ్వరి, ఎం.పార్వతి, ఎన్.దివ్య, చనుమోలు కోటేశ్వరరావు, సీలం గాంధీ, ఎస్.కె. కరీముల్లా, బాపట్ల అంకమ్మ, ఉండవల్లి అంకమ్మరావు, మేడ శివకోటి, ఉయ్యాల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షానికే రోడ్లు చిత్తడి

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్ నగర్ సెంటర్ నుండి ఆరోగ్య ఉప కేంద్రానికి వెళ్లే రోడ్డు గురువారం కురిసిన చిన్నపాటి వర్షానికి చిత్తడి చిత్తడిగా మారింది. ఇది మట్టి రోడ్డు అనుకుందామా అంటే కాదు సిమెంట్ రోడ్డు. ఇంజనీరింగ్ అధికారులు తమ వైఫల్యం కారణంగా, డిజైన్ సరైన రీతిలో రూపొందించక పోవడంతో ఇక్కడ వేసిన సిమెంట్ రోడ్లో నీరు పెద్ద ఎత్తున నిలబడి రాకపోకలు ఇబ్బందిగా మారింది. ఇక్కడున్న ఆరోగ్య ఉప కేంద్రానికి నిత్యం పెద్ద ఎత్తున రోగులు తరలివస్తున్నారు. అవుట్ పేషెంట్ విభాగం అందరి మన్ననలు అందు కుంటుంది. డాక్టర్లు, సిబ్బంది కూడా రోగులకు మంచిగా సేవలు అందిస్తున్నారు. నిత్యం వందలాదిమంది రాకపోకలు సాధించే సిమెంట్ రోడ్డును మిమ్మల్ని అధికారులు బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కొద్దిపాటి వర్షానికే నిలబడిన నీరు

అరవింద పాఠశాల ఎన్నికల్లో విజేతల ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

విద్యార్థి దశ నుండి చదువుతోపాటు రాజ్యాంగ పరిపాలన లక్షణాలను పెంపొందించుకునేందుకు ఏర్పాటుచేసిన స్కూల్ పార్లమెంటరీ ఎన్నికలలో గెలుపొందిన విజేతల చేత ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గురువారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్లో నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణా గుంటూరు జిల్లాల మాజీ శాసన మండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పాఠశాల ముఖ్య విద్యార్థి నాయకుడుగా గెలుపొందిన ఆదర్శ్‌చే పాఠశాల ప్రిన్సిపల్ ఇంద్రాణి ప్రమాణం చేయించారు. ఎన్నికైన ఇతర నాయకుల చేత పాఠశాల డైరెక్టర్ అరవింద్ ప్రమాణ స్వీకారం చేయించారు. విద్యార్థి నాయకుల హోదా పత్రాలను పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్ పద్మ అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి, వాటి విలువలు తెలుసుకొని సమాజంలో మసులుకోవాలని ఆయన అన్నారు. అనంతరం పాఠశాల నాయకులుగా ఎంపికైన విజేతలకు రాజ్యాంగ సంబంధమైన పుస్తకాలను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రవిశంకర్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ఆక్రమణల పిటీషన్‌పై డిఎల్‌పిఒ విచారణ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

స్థానిక హిందూ శ్మశాన వాటిక, చిన్న చెట్టు కట్టపై ఆక్రమణలు ఉన్నాయని, వాటిని తొలగించాలని ప్రత్తిపాడు గ్రామానికి చెందిన పడబక్కల పరమేశ్వరరావు హైకోర్టులో రిట్ పిటిషన్ వేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయనను జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాజా వలి గురువారం విచారణ చేపట్టారు. అతని వద్ద నుండి స్టేట్ మెంట్ రికార్డ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

విచారణ నిర్వహిస్తున్న డీఎల్‌పీఓ

చికెన్‌కు ఇలా వెళ్తే... రూ.10 రాయితీ

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజారోగ్యానికి భంగం కలిగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా, ఇంటి నుండి స్టీల్‌బాక్స్‌లు తెచ్చుకునే వారికి చికెన్, మటన్‌స్టాల్స్‌లో కేజీకి రూ.10 తగ్గింపునకు షాపుల యజమానులు అంగీకరించారని ఇన్‌చార్జి కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గురువారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నగరంలోని హెూటల్స్, చికెన్, మటన్ స్టాల్స్, కర్రీ పాయింట్స్ నిర్వాహకులతో ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌ల వినియోగం నిషేధంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కమిషనర్ మాట్లాడుతూ సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగంతో ప్రజారోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతుందన్నారు. అలాగే చికెన్, మటన్ షాప్స్, కర్రీస్ పాయింట్స్ దగ్గర సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు నిషేధించామని బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజారోగ్య సిబ్బంది, అధికారులు, శానిటేషన్ కార్యదర్శులు తమ పరిధిలో ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను వినియోగించకుండా అవగాహన కల్పించడం, విక్రయించే షాపులకు అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్, సిఎంఓహెచ్(ఇన్‌చార్జి) టి.వెంకట కళష్ణయ్య, ఎంహెచ్ఓ (ఇన్‌చార్జి) సోమశేఖర్, ప్రజారోగ్య అధికారులు, చికెన్, మటన్ షాప్స్, హెూటల్స్, కర్రీ పాయింట్స్ నిర్వహకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌చార్జి కమిషనర్

శిక్షణలో పాల్గొన్న జెడ్పీటీసీ, ఎంపిపిలతో చైర్‌పర్సన్ క్రిస్టీనా

జడ్పీటీసీ, ఎంపీపీలకు ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - గుంటూరు

జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మూడ్రోజులపాటు జెడ్పీటిసిలు, ఎంపిపిల శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. కార్యక్రమాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టీనా ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ వ్యవస్థ, ఎన్నికైన మహిళ ప్రజా ప్రతినిధుల పాత్ర, విధులు, బాధ్యతలు, గ్రామసభ, విధానాలు, భావవ్యక్తీకరణ నైపుణ్యం, నాయకత్వం ప్రభావం, కార్యాచరణ ప్రణాళిక వంటి అంశాలపై శిక్షకులు ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జ్యోతిబసు, అధికారులు పాల్గొన్నారు.

పంటల ముంపునకు శాశ్వత పరిష్కారం

కాలువ తవ్వకం పనులు పరిశీలిస్తున్న తహశీల్దార్

ప్రజాశక్తి - తెనాలి

రైతులు ఎదుర్కొంటున్న పొలాల ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుం టున్నట్లు తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ వెల్లడించారు. ఐతానగర్ గోలి డొంక నేలపాడు పరిధిలో వర్షాలు, వరదల సమయంలో పంటలు ముంపుకు గురవుతు న్నాయని రైతులు గత ఐదారు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైతు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సర్వే జరిపి కాలువ తవ్వకానికి పనులు ప్రారంభించారు. ఆ పనులను గురువారం పరిశీలించిన తహశీల్దార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నేలపాడులో జగనన్న కాలనీ ఏర్పడిందని, ఆ సమయంలో పంట పొలాల నుంచి అధిక వర్షాల సమయంలో నీరు బయటకు పోయే మార్గం లేదన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తెచ్చారని చెప్పారు. వెంటనే స్పందించిన ఆయన, ఖర్చయినా సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారని తెలిపారు. సర్వే అనంతరం ప్రత్యేకించి కాలువ తవ్వకానికి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఓఎస్‌డి ఎన్.ఏసురత్నం, పలువురు రైతులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

టిడ్కో గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నిడమర్రు సి ఆర్ డి ఏ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ గారికి టిడ్కో గృహాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజ్ మాట్లాడుతూ నిడమర్రు టిడ్కో గృహాల్లో రెండు నెలల క్రితం సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ కట్టినప్పటికీ పనుల మొత్తం పూర్తయినా ప్లాంట్ ఓపెన్ చేయకపోవడంతో ప్రతిరోజూ ఒక్కొక్క క్యాను పదిహేను రూపాయలు పెట్టి కొనవాల్సి వస్తుందని కావున వెంటనే వాటర్ ప్లాంట్ ఓపెన్ చేయాలని షాపులు పెట్టుకోవడం కోసం స్థలాలు కేటాయించాలని చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గృహాల లబ్ధిదారుల కమిటీ సభ్యులు టి.లక్ష్మి, తులసి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మొలకల శాతాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారి

రైతు సేవా కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో రైతు సేవా కేంద్రాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ.నాగేశ్వరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా వ్యవసాయ గ్రామస్థాయి అధికారులు పాటించవలసిన 28 రిజిస్టర్‌లు అన్నిటిని తనిఖీ చేశారు. సీజన్లో సబ్సిడీపై పంపిణీ చేసిన వరి విత్తనాల గురించి అడిగి ఆ విత్తనాల నాణ్యతా ప్రమాణాలు, పరీక్ష చేసిన విత్తనాల మొలక శాతం, పెంచిన ట్రేలను పరీక్షించారు, అలానే కొంతమంది గ్రామ రైతులతో సంభాషించి,గుంటూరు ఛానల్‌లోని నీటి లభ్యత, సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా గురించి జిల్లా స్థాయి అధికారితో మాట్లాడతాను అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి కె.రమణకుమార్, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

రాజధానిలో చినుకు పడితే చీకటే

ప్రజాశక్తి - తుళ్లూరు

బలమైన ఈదురుగాలులు లేవు..వర్ష బీభత్సం లేదు. అయినప్పటికీ కొద్దిపాటి వర్షం కురిసినా రాజధాని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. గ్రామాల్లో అంధకారం అలుముకుంటోంది. బుధవారం అర్ధరాత్రి దాటాక తెల్లవారుజామున 3.30 గంటలకు వర్షం ప్రారంభం కాగానే విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. 4.27 నిమిషాలకు వచ్చిన విద్యుత్ నిమిషం వ్యవధిలోనే మళ్లీ నిలిచిపోయింది. మరోగంట దాకా విద్యుత్ రాకపోవడంతో ఇబ్బందులు పడ్డామని రాజధాని వాసులు చెబుతున్నారు... విద్యుత్ కష్టాలు వెంటాడు తున్నాయని, పేరుకు రాజధాని..అయినా విద్యుత్ కష్టాలు తప్పడంలేదని వాపోతున్నారు. గంటల తరబడి సరఫరా లేకపోవడంతో ఇళ్ళల్లో చీకట్లో మగ్గాల్చి వస్తోందని, ఉక్కపోత, దోమల దరువుతో సతమతమవు తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వఅద్ధులు,పిల్లల అవస్థ వర్ణనాతీతమని, రాజధాని ప్రాంతమయినా విద్యుత్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ స్థితి నెలకొందని అంటున్నారు. వర్షం వచ్చినా, గాలులు వీచినా విద్యుత్ సరఫరా నిలిచిపోవడం ఇటీవల కాలంలో రాజధాని ప్రాంతంలో సర్వసాధారణ విషయంగా మారిందని మండిపడుతున్నారు.

రెవిన్యూ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కన్నా

రెవెన్యూ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మి నారాయణ రెవెన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో సత్తెనపల్లి అభివృద్ధి సంబంధించిన పలుకీలక అంశాలపై చర్చించారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

అమరజీవి పోట్టి శ్రీరాముల పేరిట కూటమి ప్రభుత్వ స్మృతి వనం ఏర్పాటు చేసి ఆయనకు నివాళి అర్పించిందని మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహరావు అన్నారు. గురువారం ఉదయం స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహానికి మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహరావు, శ్రీ వాసవీ అమ్మవారి టెంపుల్ అధ్యక్షులు భవనాశి వెంకటేశ్వర్లు, సంఘ నాయకులు మేడం నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పోలూరి నరసింహరావు మాట్లాడుతూ రాష్ట్ర అవతరణకు ప్రాణా త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములను స్మరించుకునేందుకు ఆయన పేరిట స్మృతి వనం ఏర్పాటు చేసి అందులో 58 అడుగుల ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేసిం దన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు మేడం సాంబ శివరావు, ఓరుగంటి చెన్నకేశవరావు, తిరువీధుల నాగేశ్వరరావు, ఓబులు శెట్టి మల్లికార్జునరావు, బచ్చు శ్రీనివాసరావు, చీదేళ్ళ ఆంజనేయులు, గట్లకోటిరెడ్డి, ఎల్ఐసి కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలో కేసానుపల్లి గ్రామ పరిధిలో గల ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో గురు వారం డిప్లొమా మొదటి ఏడాది విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ షేక్. మీరావలి, సెక్రటరీ, కరెస్పాండెంట్ షేక్. కరీం మొహిద్దిన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్. మస్తాన్ షరీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమా, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు హాజరై మాట్లాడారు. విద్యార్థులకు బంగారు భవిత అందించటమే ప్రధాన ఆశయమని, విద్యార్థులకు 100శాతం ప్లేస్ మెంట్స్ యిస్తామని తెలిపారు. కళాశాల చైర్మన్ షేక్. మీరావలి, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డిప్లొమా ఇంచార్జి డాక్టర్ ప్రవీణ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

1200 మందికి మించితే కొత్త పోలింగ్ కేంద్రం

ప్రజాశక్తి - మాచర్ల

పోలింగ్ బూత్‌ల్లో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఎన్నికల సహాయ అధికారులను ఆర్ఓ బి.గాయత్రి ఆదేశించారు. గురువారం ఉదయం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మండల స్థాయి ఎన్నికల అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల్లో కనీస వసతులతో పాటు ఏదైనా బూత్‌లో 1,200 మంది కంటే ఎక్కువ మంది ఓటర్ల ఉంటే మరో బూత్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటర్లకు రెండు కిలోమీటర్లలోపు పోలింగ్ బూత్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో తహశీల్దార్ కిరణ్‌కుమార్, కమిషనర్ డి.వేణుబాబు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. అనంతరం పలు బూత్‌లను తహశీల్దార్, కమిషనర్ కలిసి పరిశీ లించారు.

ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోండి : చీఫ్‌విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

అర్హత కలిగిన వారు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డుల కోసం దరాఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. నియోజకవర్గం మొత్తంలో ఎవరు ఇంటి స్థలాలు, కార్డులు కావాలన్నా వెంటనే గ్రామ, వార్డు సచివాలయాలకే వెళ్లి నేరుగా దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని పేదలు చాలామంది ఉన్నారని వారికి సెంటు సరిపోదని కనీసం 3 సెంట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే నిర్ణయించారన్నారు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా అనేక గ్రామాలకు వెళ్తున్న క్రమంలో కొంతమంది రేషన్ కార్డులు లేని వాళ్లు కూడా ఉన్నారని తమ దష్టికి వచ్చిందని, గత ప్రభుత్వంలో అలా రేషన్ కార్డులు పొందలేక పోయిన వారంతా కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అర్హత ఉన్న వాళ్లందరికీ కొత్త రేషన్ కార్డులు, తర్వాత కొత్త పింఛన్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రపంచ యువ స్కిల్ డే కార్యక్రమం

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో గురువారం నెహ్రు యువ కేంద్రం గుంటూరు వారి సహకారం తో నేచురల్ హెల్త్ కేర్ సెక్రటరీ యన్. భగవాన్ దాస్ ఆధ్వర్యంలో ప్రపంచ యువ స్కిల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ దాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు అదనపు స్కిల్స్ కూడ నేర్చుకోవాలని అందులో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం, చిత్రాలేఖనం, ఆర్టిఫిషల్ ఇంటిలిజెంట్ కోర్సెస్, స్పోర్ట్స్ నేర్చుకోవాలన్నారు. రిసోర్స్‌పర్సన్‌గా ప్రముఖ వ్యక్తిత్వ వికాసనిపుణుడు గజవల్లి సుబ్బయ్య హాజరయ్యారు. గజవల్లి వెంకటసుబ్బయ్య విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ యువత మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను అభిటవృద్ధి చేసుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ మీద అవగాహన కల్పించారు. కె.శ్రీనివాసరావు, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు జి.కమలా రామ్, భాగవతుల రవికుమార్, డి. శివఫణింద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ కాల్వకు శంకుస్థాపన

కాల్వకు శంకుస్థాపన చేసిన వంశీ కుమార్

ప్రజాశక్తి - క్రోసూరు

పెదకూరపాడు నియోజకవర్గం శాసనసభ సభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు పెరికపాడు గ్రామంలోని పోలేరమ్మ గుడి వద్ద నుండి బయ్యవరపు వంశీ కుమార్ ఇంటి వరకు డ్రైనేజీ సైడ్ కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తెలుగుదేశం పార్టీ పెరికపాడు గ్రామ అధ్యక్షుడు పొత్తూరి రవికుమార్ మాట్లాడుతూ కాల్వ లేక వర్షం పడినప్పుడల్లా పొలాల్లో నీరు రోడ్డు మీదకి పారి ఇళ్లల్లోకి చేరు తోందన్నారు. ఈ కాలువ నిర్మాణం గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పరిష్కరించేలా చొరవ చూపినందుకు పెరికపాడు గ్రామ ప్రజలందరికీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపిపి మండలం గ్రాంట్ నిధులు రూ.10 లక్షలతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊడల శ్రీధర్, టిడిపి యువ నాయకులు జడ సుబ్బు, ఆవుల వినోద్, బయ్యవరపు వంశీ కుమార్, దాసరి కోటేశ్వరరావు, చింటూ, బూత్ కన్వీనర్ పొత్తూరి వసంతరావు, పెరికపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు, జగ్యా నాగేశ్వరరావు నాయక్, బయ్య వరపు సుబ్బారావు, ఆవుల బ్రహ్మానందరావు, జనసేన నాయ కులు బయ్యవరపు శ్రీకాంత్, ఆవుల బాజీ కిషోర్, సిద్ది రవి కుమార్ పాల్గొన్నారు.

రైతులకు కావాల్సింది బిర్యానీ కాదు మద్దతు ధర

మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

పల్నాడు జిల్లాలో పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతూ రోడ్లెక్కి నిరసన చేస్తున్నారని అవేమి పట్టని ప్రభుత్వం కిసాన్ మేళాలు పెట్టి మభ్య పెడుతోందని గురజాల మాజీ శాసనసభ్యులు మహేష్ రెడ్డి అన్నారు. గురువారం నడికుడి మార్కెట్ యార్డులో కూటమి ప్రభుత్వం నిర్వహించే కిసాన్ మేళాకు మంత్రి, ఎంపి స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వస్తున్నారని రైతులను కిసాన్ మేళాకు తరలించేందుకు మందు, బిర్యాలు పెట్టి ఆటోలలో తరలించేందుకు ప్రయత్నిస్తున్నారని గురజాల మాజీ శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి అన్నారు. రైతులకు కావల్సింది గిట్టుబాటు ధర అని మందు, బిర్యానీలు కాదని అన్నారు. రాష్ట్రంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మిర్చి,పత్తి మరియు అపరాలకు గిట్టుబాటు ధరలేక అల్లాడిపోతున్నారని అన్నారు. మిర్చికి 5వేలు,పత్తికి 3వేలు అలాగే అపరాలకు 2వేల నుండి 2500 వరకు అదనంగా గిట్టుబాటు ధర కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకునేలా ఒత్తిడి చేయాలని అన్నారు. నాగార్జున సాగర్ డ్యాం నుండి సాగు నీరు విడుదలయ్యే లోపు రైతులకు ఇస్తామన్న రూ.40వేలు అందించాలని అన్నారు.

మిద్దె తోటల పెంపకంతో ఆరోగ్యం-ఆహ్లాదం

నారాయణ స్కూల్ విద్యార్థులకు క్షేత్ర ప్రదర్శన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మిద్దె తోటల పెంపకం వల్ల ఆరోగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలు ఇంట్లోనే పండించుకోవచ్చని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ మహబూబ్ షేక్ బాషా అన్నారు. నరసరావుపేట పట్టణం బాలయ్య నగర్‌లో రిటైర్డ్ ఏపిఎస్ ఆర్టీసీబస్ డ్రైవర్ కిలారు మల్లికార్జునరావు తన ఇంటిపై 15 రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలు ఇతర ఆయుర్వేద మొక్కలు సేంద్రీయ విధానంలో సాగు చేస్తున్నారు. గురువారం నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులను క్షేత్ర ప్రదర్శనకు తీసుకెళ్లారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునికయుగంలో కొందరు చిన్నారులకు కూరగాయలు కృత్రిమంగా తయారు చేస్తారనే భ్రమలో ఉన్నారన్నారు. విద్యార్థుల సందేహాలు నివృత్తి చేసి తల్లిదండ్రులు చేత ఇంటి పరిసరాలలో లేదా డాబాపై కూరగాయల పెంపకం చేపట్టేలా ప్రోత్సహిం చడంలో భాగంగా క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. మిద్దె తోటల పెంపకం చేపడితే పిల్లలు స్కూల్ నుండి ఇంటికి వెళ్ళగానే టివి, సెల్ ఫోన్, కంప్యూటర్ వైపు కాకుండా

మొక్కల గురించి వివరిస్తున్న మల్లిఖార్జునరావు

కాసేపు మొక్కలకు నీరు పోయడం, వాటి ఎదుగుదల పరిశీలించడం ద్వారా ఆనందం మానసిక ఆహ్లాదం కలుగుతుందన్నారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ పశువుల ఎరువు, గొర్రెల ఎరువుతో మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయని, తెగుళ్లబెడద నివారించేందుకు వేపనూనే, పులిసిన మజ్జిగ పిచికారీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏజిఎం లక్ష్మణ్ రెడ్డి, జెడ్‌సిఓ గౌసియా బేగం, ఏఓ సోమశేఖర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతల అనంతరం సంతకం చేస్తున్న అల్లం నాగలక్ష్మి

పాలువాయి సొసైటీ చైర్మన్‌గా అల్లం నాగలక్ష్మి

ప్రజాశక్తి - రెంటచింతల

అన్నదాతల సంక్షేమానికి కృషి చేస్తానని సకాలంలో ఎరువులు, ఇతర రుణాల అందించడానికి శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తానని పాలువాయిసొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అల్లంనాగలక్ష్మి హామీని ఇచ్చారు. గురువారం జీడిసిసిబి మేనేజర్ కరుణబాబు నాగలక్ష్మితో పాటు ఇద్దరు డైరెక్టర్లను పదవి స్వీకార ప్రమాణం చేయించారు. టిడిపి రాష్ట్రఆర్గనైజర్ కార్యదర్శి కుర్రి శివారెడ్డి, మాజీ ఎంపీపీ సొంటి రెడ్డి నాగమ్మ, నర్సిరెడ్డి సర్పంచి మందలపు విజయ లక్ష్మి లచ్చిరెడ్డి లింగా పున్నారావు పాల్గొన్నారు.

నేడు మంత్రుల పర్యటన

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు మండలంలోని కంభంపాడు గ్రామంలో శుక్రవారం నిర్వహించే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి హోం మంత్రి వంగలపూడి అనిత, విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడుజిల్లా ఇన్‌ఛార్జిమంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొంటారని టిడిపి జిల్లా కార్యదర్శి ఆర్తిమళ్ళ రమేష్, పెదకూరపాడు మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు చేపట్టే ఈ కార్యక్రమానికి పెదకూరపాడు మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న వడ్డెపల్లి నరసింహారావు

20 మందికి సిఎస్‌సి అవార్డులు

ప్రజాశక్తి - యడ్లపాడు

16వ సిఎస్‌సి దివాస్ 2025 ఢిల్లీలోని జరిగిన కార్యక్రమంలో అత్యధికంగా ట్రాన్సాక్షన్ సిఎస్‌సి ద్వారా జరిపినందుకు ఇండియా మొత్తం మీద కేవలం 20మందికి అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కి రెండో స్థానం దక్కింది. మొదటి స్థానం గుజరాత్ దక్కింది. ఇండియా మొత్తం మీద సుమారు 5లక్షల 60 వేలు సిఎస్ఇ సెంటర్స్ ఉన్నాయి. అందులో గ్రామస్థాయిలో 4లక్షల 24 వేలు సిఎస్‌సి సెంటర్లు ఉన్నాయి. అందులో కేవలం 20 మందికి మాత్రమే అవార్డు వరించింది. ఆంధ్రప్రదేశ్‌లోని పలనాడు జిల్లాకు సంబంధించి శ్రీ సాయి గణేష్ సిఎస్‌సి సెంటర్‌కు రెండవ స్థానం దక్కింది. సిఎస్‌సి సీఈవో సంజయ్ కుమార్ రాకేష్ చేతులమీదుగా వడ్డేపల్లి నరసింహారావు మొమెంటో, ప్రశంసాపత్రం అందుకున్నారు.

నేడు కౌన్సిల్ సాధారణ సమావేశం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం పురపాలక సంఘ శ్రీ మైలవరపు గుండయ్య మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో నిర్వహిస్తునట్లు చైర్మన్ గురువారం తెలిపారు. ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో అజెండాలోని 27 అంశాలను చదివి చర్చించి ఆమోదించంచాల్సి ఉంటుందన్నారు. కౌన్సిలర్లు అందరూ తప్పక సమావేశానికి హాజరు కావాల్సిందిగా కోరారు.

రేపు మండలం ప్రజా పరిషత్ సర్వసభ సమావేశం

ప్రజాశక్తి-ఈపూరు

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 19వ తేదీన మధ్యాహ్నం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.శ్రీనివాసరావు గురువారం తెలిపారు. సమావేశానికి మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ హాజరై సమస్యలపై చర్చించారని ఆయన కోరారు.

రావిపాడులో ప్రజలతో మాట్లాడుతున్న డీఎస్పీ భానోదయ

ప్రజలు శాంతియుతంగా జీవించాలి

గుంటూరు సౌత్ జోన్ డీఎస్పీ భానోదయ

ప్రజాశక్తి - పెదనందిపాడు

గ్రామాలలో ప్రజలు కక్షలు కార్పణ్యాలు పక్కనపెట్టి శాంతియుతంగా జీవించాలని గుంటూరు సౌత్ జోన్ డిఎస్పి భానోదయ అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని రావిపాడులో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్లెనిద్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించాలన్నారు. వారి బాధ్యత ఉపాధ్యాయులు పైనే కాకుండా తాము అనుక్షణం పర్యవేక్షించాలన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలని, ప్రతి చిన్న విషయానికి గొడవలు పడి కేసులు నమోదు చేసుకోరాదన్నారు. ఈకార్యక్రమంలో పెదనందిపాడు ఎస్ఐ అద్దంకి మధు పవన్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గల్లా మాధవి

పేదరిక నిర్మూలనకు పి4 : ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాబోయే ఐదేళ్లలో పేదరికాన్ని దూరం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన పబ్లిక్- ప్రైవేటు - పీపుల్ - పార్ట్‌నర్‌షిప్ విధానం (పి-4) ఒక గేమ్ ఛేంజర్ అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గురువారం తన కార్యాలయంలో టిడిపి కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 20వేల పేద కుటుంబాలను డివిజన్ల వారీగా ప్రభుత్వం గుర్తించిందని, ఆ కుటుంబాలను దత్తత తీసుకొనే మార్గదర్శులను గుర్తించి, వారికి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. పి - 4 విధానంతో రాష్ట్రంలోని పేదరికాన్ని (జీరో పావర్టీ) నిర్మూలించడానికి సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తులు, పేదరికంలో అట్టడుగున వున్న పేదలను దత్తత తీసుకుంటే పేదరికం నిర్మూలించబడుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

పురుగు మందుల దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

స్థానిక విత్తనాలు, ఎరువులు, పురుగు మందల దుకాణాల్లో విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో రూ. 44250 విలువ చేసే విత్తనాలు, 5 లక్షల 27 వేల 230 విలువ చేసే పురుగు మందుల అమ్మకాలు నిలిపి వేయాలని ఆదే శాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. తనిఖీల్లో పశ్చిమ గోదావరి జిల్లా ఏడీఏ పి.మురళీకృష్ణ, కృష్ణా జిల్లా ఏడీఏ ఎం.సునీల్, విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు కె.వెంకటేశ్వర్లు, ఏఓ సునీల్ కుమార్, ప్రత్తిపాడు వ్యవసాయ అధికారి షేక్.సుగుణ బేగం పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిఐగా బాధ్యతలు చేపట్టిన నరేష్

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి ట్రాఫిక్ సిఐగా నరేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తాడేపల్లి లా & ఆర్డర్ ఎస్ఐ, సిఐగా బాధ్యతలు నిర్వహించిన నరేష్‌కు నేరస్తులను అదుపు చేసిన అధికారిగా మంచి గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఆయన ట్రాఫిక్ సిఐగా ఎలా నెగ్గుకోస్తారో చూడాల్సి ఉంది.

కారంచేడు మృతవీరులకు ఘన నివాళులు

ప్రజాశక్తి - మంగళగిరి

కారంచేడు మృతవీరులకు పలువురు రాజకీయ పార్టీ నాయకులు నివాళులర్పించారు. స్థానిక కొత్త బస్టాండ్ వెనుక ఉన్న అంబేద్కర్ ఆర్మీ ట్రస్ట్, ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్ ఆధ్వర్యంలో కారంచేడు నరమేధంపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ /ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్ రాష్ట్ర కార్యదర్శి కారుమంచి రామారావు అధ్యక్షత వహించారు. తొలుత రాష్ట్ర కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి కారంచేడులో జరిగిన నరమేధంపై నినాదాలు చేస్తూ, కారంచేడు మృత వీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు. జేవీ రాఘవులు, పిల్లలమర్రి బాలకృష్ణ, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి జవహర్‌లాల్, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి ఏనుగుల కమలాకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్, వైఎస్సార్ సిపి నాయకులు ఈపూరి ఆదం, యాదవ సంఘం నాయకులు కుర్రా శ్రీనివాస్, శ్రీలక్ష్మీనరసింహ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ మేకల మోహన్ రావు, మాల మహానాడు నాయకులు వామ్యూల్, పుల్లగూర బాల, కొదమల సంసోను, సీనియర్ దళిత నాయకులు కిరణ్, అంబేద్కర్ ఆర్మీ ట్రస్టు సెక్రెటరీ గరిక ముక్కు డేవిడ్, గోవిందరాజు, వెనిగళ్ళ రాజారావు, తోకల దుర్గాప్రసాద్, ఎంఆర్‌పిఎస్ నాయకులు బాబురావు, చందు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న వివిధ రాజకీయ పార్టీ నాయకులు

వ్యవసాయ రంగంలో డ్రోన్ల వాడకం లాభదాయకం

రైతుకు డ్రోన్ అందిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

వ్యవసాయ రంగంలో డ్రోన్ల వాడకం చాలా లాభదాయకమని మండల వ్యవసాయాధికారి ఆర్.విజయ బాబు అన్నారు. గురువారం మండలంలోని చిలువూరు గ్రామానికి చెందిన ఎస్‌కెఎస్‌గ్రూప్‌కు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో డ్రోన్ అందజేశారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ తొమ్మిది లక్షల 20వేల ఖరీదు చేసే డ్రోన్ 80 శాతం సబ్సిడీపై లక్షా 90 వేలకు అందిస్తున్నట్లు తెలిపారు. మండలానికి మూడు డ్రోన్లను టార్గెట్‌గా ఇవ్వగా ఇప్పటికే రెండు రైతులకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ షేక్ జబీన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఇది మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలువూరు మాణిక్యం కార్యదర్శి ఎం.శరత్ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

ప్రజాశక్తి- తాడేపల్లి

బాగా పనిచేస్తున్న ప్రస్తుత కరెంటు మీటర్లను తీసివేసి, స్మార్ట్ మీటర్లు బిగించద్దని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ ప్రభుత్వానికి సూచించారు. గురువారం సిపిఐ కార్యాలయంలో తాడేపల్లి ప్రాంత ద్వితీయ మహాసభ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా సిపిఐ సీనియర్ నాయకులు గుంటక సాంబిరెడ్డి సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజానాట్య మండలి కళాకారులు ఆరేటి రామారావు, దేవరకొండ శ్రీనివాస్ విప్లవ గీతాలతో మహాసభ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గృహ వినియోగదారులకు బలవంతంగా స్మార్ట్ మీటర్లు అమర్చేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా ఎదిగేందుకు అందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయలక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ చిన్న చిన్న ఆర్థిక వేత్తలుగా ఎదగాలన్నారు. డ్వాక్రా సంఘాలు బలోపేతం కావాలని కోరారు. నెలరోజుల క్రితం మండలంలోని మంచి కలపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన జనపనార బ్యాగుల తయారీ శిక్షణ పొందిన మహిళలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు తయారుచేసిన బ్యాగులను ప్రదర్శించారు. ఎంపీపీ షేక్ జబీన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగటంతో కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత , మాజీ ఎంపీపీ వెనిగళ్ళ కృష్ణ ప్రసాద్, టిడిపి వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు, మాజీ యార్డు చైర్మన్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ, యూనియన్ బ్యాంక్ జిల్లా అధికారి సందీప్ ఏపిఎం జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలు తయారుచేసిన బ్యాగుల ప్రదర్శన

స్కాలర్ షిప్పులు అందజేస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణ

పేదలను ధనికులు ఆదుకోవాలి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

వివిధ రంగాల్లో స్థిరపడిన ధనికులు పేదలను ఆదుకోవాలని ఎం.పి.లావు శ్రీకృష్ణ దేవరాయులు కోరారు. పెదపలకలూరులోని శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ గ్రౌండ్స్‌లో ఏరువ కోటిరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలకు చెందిన నిరుపేద మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ చేశారు. 50 విద్యా సంస్థల నుంచి హాజరైన అన్ని తరగతులకు చెందిన 1525 మంది విద్యార్థులకు 50 లక్షల రూపాయల మేర ఉపకార వేతనాలు అందజేశారు. వైసిపి లీగల్ సెల్ అధ్యక్షులు పోలూరి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో లావు శ్రీకృష్ణదేవరాయలు విద్యార్థులకు స్వయంగా పంపిణీ చేశారు. ప్రతిభ ఉండి పేదరికం కారణంగా ఉన్నత విద్యకు దూరమవుతున్న విద్యార్థులకు యేరువ కోటిరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అద్భుతమన్నారు. ట్రస్ట్ నిర్వాహకులు ఏరువ జగదీశ్వరి, ఏరువ శ్రీవేణి, ఏరువ రమణి, నూనె ఉమామహేశ్వరరెడ్డి, సోమసాని ఝాన్సీ, మెట్టు అంజిరెడ్డి, కార్పొరేటర్లు పడాల సుబ్బారెడ్డి, ఉడుముల లక్ష్మీ శ్రీనివాసరెడ్డి, శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ శనగల సాంబిరెడ్డి, కొండలు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న కార్మికులు

226వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు న్యాయపరంగా రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 226వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ దీక్షలో కె.ఆది నారాయణ, వై.సాంబయ్య, డి.నాగేశ్వరావు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.గురవయ్య, ఎస్.కె.సుభాని, షేక్ అరీఫ్, ఆశీర్వాదం, నాగేశ్వరరావు, దుర్గ భవాని, శారమ్మ, శారద, హిమాంబి, వేముల లక్ష్మి,, దేరంగుల రమణ పాల్గొన్నారు.

చెక్కును అందజేసిన టిడిపి నాయకులు

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి పట్టణంలోని ఇస్లాంపేటకు చెందిన షేక్ నసీమాకు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 3 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) టీడీపీ నాయకులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అక్రమ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం మైనార్టీ నాయకులు షేక్ నాగుల్ మీరా, సయ్యద్ ఖలీల్, షేక్ హుస్సేన్, షేక్ హుస్సేన్ (కొత్తపేట) పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి వద్ద షెల్టర్ ఏర్పాటు చేసిన నన్నపనేని నాగేశ్వరరావు

రోగుల సౌకర్యార్థం షెల్టర్ ఏర్పాటు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం పెద్ద సంఖ్యలో రోగులు వస్తుంటారు. మందులు తీసుకునే కౌంటర్ వద్ద ఎండ తీవ్రత, వర్షం కురిసే నేపథ్యంలో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని గమనించిన సామాజిక కార్యకర్త నన్నపనేని నాగేశ్వరరావు తన సొంత ఖర్చులతో గురువారం షెల్టర్ ఏర్పాటు చేయించారు. రోగుల సౌకర్యార్థం షెల్టర్ ఏర్పాటు చేసినట్లు నాగేశ్వరరావు తెలిపారు.

పారిశుధ్య నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి- తెనాలి

పారిశుధ్య నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వి.లక్ష్మీపతిరావు సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని 2, 4 సానిటరీ డివిజన్లో గురువారం నిర్వహించిన పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఇంటింటి చెత్త సేకరణ సమయంలో డివిజన్లో పారిశుధ్య కార్మికులు విధిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ వెంట ఎంహెచ్ఓ ఏసుబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డు శానిటరీ సెక్రటరీలు ఉన్నారు.

గ్రీన్ హైడ్రోజన్ - 2025 సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని నీరుకొండ గ్రామంలో ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో శుక్రవారం జరిగే గ్రీన్ హైడ్రోజన్ - 2025 సమ్మిట్ కార్యక్రమ ఏర్పాట్లను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి గురువారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సభాస్థలి ఏర్పాట్లు, సీటింగ్, పీఏ సిస్టమ్ ఏర్పాట్లు, మీడియా గ్యాలరీ ఏర్పాట్లను పరిశీలించారు. యూనివర్శిటీ 3వ అంతస్తులో రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి సంబంధించి సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌ను పరిశీలించారు. యూనివర్శిటీ అధికారులను సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, ఎస్ఆర్ఎం యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.నారాయణరావు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాకర్ట్ ప్రేమ్ కుమార్, డైరెక్టర్ సి.ఎల్.ఎం.అనూప్ సింగ్ సూర్య , ప్రోగ్రాం కన్వీనర్ డాకర్ట్ ఎం.పార్ధసారథి , మేనేజర్ కమ్యూనికేషన్ (పీఆర్ఓ) జి. వేణుగోపాల్, అడిషనల్ ఎస్పీ (ఇంటిలిజెన్స్) ఖాదర్ భాష, మంగళగిరి తహశీల్దార్ కె.దినేష్ రాఘవేంద్ర, డిఎస్ఓ చంద్రముని, డియం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్లు

యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై 20న సదస్సు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రస్తుతం విచక్షణారహితంగా యాంటీ బయోటిక్స్ వాడకం పెరిగిపోయిందని, దీనివల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏ.ఎం.ఆర్) ప్రమాదకర ప్రజారోగ్య సమస్యగా పరిణమిస్తున్న నేపథ్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) గుంటూరులో ఈనెల 20వ తేదీన జింఖానా ఆడిటోరియంలో వైద్యులకు సదస్సు నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.నందకిషోర్ తెలిపారు. స్థానిక ఐఎంఎ హాలులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యులందరూ యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై దృష్టి సారించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎం.నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ సదస్సును ప్రారంభిస్తారని తెలిపారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి.శ్రీహరిరావు, అపోలో హాస్పిటల్స్ ఇన్‌ఫెక్షన్ డిసీజెస్ విభాగం అధిపతి, ప్రముఖ ఫిజిషియన్ డాక్టర్ సునీత నర్రెడ్డి, ఐఎంఏ, ఏ.పీ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) కమిటీ చైర్మన్ డాక్టర్ పి.ఎస్.శర్మ, గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. వి.సుందరాచారి పాల్గొంటారన్నారు. వైద్యులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ కోరారు. సమావేశంలో డాక్టర్ కె.కళ్యాణచక్రవర్తి, డాక్టర్ టి.సేవకుమార్, డాక్టర్ వై.సుబ్బారాయుడు, డాక్టర్ డి.అమరలింగేశ్వర రావు, డాక్టర్ బి.సాయికృష్ణ, డాక్టర్ నీరేన్ తదితరులు పాల్గొన్నారు..

హైలెవల్ చానల్‌ను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

హై లెవెల్ ఛానల్‌కు నీరందించండి

జిల్లా వ్యవసాయ అధికారి

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఎద పద్ధతిన వరి విత్తనాలు జల్లుతున్నందున హై లెవెల్ ఛానల్ పరిధిలోని పొలాలకు నీరందటం కష్టంగా ఉన్నదని అందువలన హై లెవెల్ ఛానల్‌కు ఎక్కువ పరిమాణంలో నీరు విడుదల చేయాలి అని జిల్లా వ్యవసాయ అధికారి ఎ.నాగేశ్వరరావు జల వనరుల శాఖ సూపరిండెంట్ ఇంజనీర్‌ను కోరారు. గురువారం ఆయన మండలంలోని తుమ్మపూడి చిలువూరు గ్రామాల పరిధిలోని పొలాలను పరిశీలించి అనంతరం హై లెవెల్ ఛానల్ కాలువను పరిశీలించారు. వరి విత్తనాలు చల్లిన తర్వాత నీరు లేక మొలకెత్తని పొలాలను పరిశీలించారు. అందుకు స్పందించిన జల వనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ పులిపాటి వెంకటరత్నం కాలువపై మరమ్మతులు జరుగుతున్నాయని , రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు, ఏఈఓ ప్రజ్ఞాన్ వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలపై అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా

ప్రజాశక్తి - గుంటూరు

డిగ్రీ విద్యార్థులు సామాజిక మాధ్యమాలపై అవగాహన, పట్టు సాధించటం ద్వారా కళాశాల స్థాయిలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను బాహ్యప్రపంచానికి తెలియచేసే అవకాశాలు పుష్కళంగా ఉంటాయని, తద్వారా కళాశాల, విద్యార్థుల ప్రగతికి మేలు కలుగుతుందని కళాశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా అన్నారు. గురువారం స్థానిక సాంబశివపేట ప్రభుత్వ మహిళా కళాశాల సమావేశ మందిరంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ సైన్స్, స్టూడెంట్స్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో 'కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్ ఆన్ సోషల్ మీడియా టు ఎన్‌హాన్స్ పబ్లిక్ పర్సెప్షన్ ఆఫ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజెస్ - జోన్ 3' ద్వారా 26 డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, స్టూడెంట్స్‌కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రమాజోత్స్నకుమారి అధ్యక్షత వహించగా డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్ వంటి మాధ్యమాలు కలిగి ఉండటం ద్వారా విశ్వజనీన విజ్ఞానం తెలుసుకోవడంతో పాటు తమ ఆలోచనలు, జ్ఞానాన్ని, తన స్నేహితులతో పంచుకోవచ్చునని చెప్పారు. తాము చదువుకునే కళాశాల యొక్క విద్యా విషయక, క్రీడలు సాంస్కృతిక అంశాలు సామాజిక సేవలు ఎన్‌సిసి, ఎన్ఎస్‌ఎస్, క్రీడలు తదితర అంశాలపై సామాజిక మాధ్యమాలతో పంచుకోవడం ద్వారా మిగతా ప్రపంచానికి కళాశాల పురోగతి గురించి తెలుసుకునే అవకాశాలు ఉంటాయని వివరించారు. అనంతపురం డిగ్రీ కళాశాల విద్యార్థులు సోషల్ మీడియాపై కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్ నిర్వహించారు. బ్లాక్ బక్స్ టీం ఐదు సెషన్స్ ద్వారా సోషల్ మీడియాపై అవగాహన కలుగజేశారు. ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ ద్వారా సాయిల్ శాంపిల్ కలెక్షన్ అండ్ ఎనాలసిస్ ద్వారా ఇంటర్న్‌షిప్ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఆర్జెడి డాక్టర్ పి.కళావతి, కాలేజీ ఎడ్యుకేషన్ అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ తులసి మస్తానమ్మ, ఓఎస్‌డి డాక్టర్ ఏవి కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో ఎన్ఐసియు, పిఐసియు కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తున్న డైరెక్టర్

ఎయిమ్స్‌లో ఎన్ఐసియు, పిఐసియు కాంప్లెక్స్ ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఎయిమ్స్‌లో ఐపిడి బ్లాక్‌లోని 3వ అంతస్తులో కొత్తగా ఏర్పాటు చేసిన పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ కాంప్లెక్స్ ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అహంతెం శాంతా సింగ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్టర్ పీడియాట్రిక్స్ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ అత్యాధునిక పిఐసియు, ఎన్ఐసియు కాంప్లెక్స్ అధునాతన లైఫ్-సపోర్ట్ సిస్టమ్‌లు, ఆధునిక పర్యవేక్షణ సాంకేతికతలతో అమర్చబడి, తీవ్ర అనారోగ్యంతో ఉన్న నవజాత శిశువులు, పిల్లలకు సమగ్రమైన, 24 గంటల ఇంటెన్సివ్ కేర్‌ను అందిస్తుందని చెప్పారు. మంగళగిరి ప్రాంతంలోని అత్యంత దుర్బలమైన పీడియాట్రిక్ జనాభాకు అధిక-నాణ్యత, ప్రత్యేక సంరక్షణను అందించడంలో దాని నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎఎన్‌యు ఐసెట్ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జనరల్ ఎంబీఏ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ఎంబీఏ హెచ్‌ఆర్ఎం కోర్సులలో సెల్ఫ్ సపోర్టింగ్ కేటగిరి సీట్ల భర్తీకి గురువారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష విజయవంతంగా ముగిసిందని ఏఎన్యూ పీజీ ప్రవేశాల సంచాలకులు ఆచార్య పి.బ్రహ్మాజీరావు తెలిపారు. పరీక్షకు 119 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా 100 మంది హాజరయ్యారని ఆయన చెప్పారు. ఫలితాలను ఈనెల 19న విడుదల చేస్తామని, ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 21 నుంచి ప్రవేశాలు ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. ప్రవేశాలకు వచ్చే విద్యార్థులు డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్, మార్కుల జాబితాలు, టీసీలతో పాటు ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లతో విశ్వవిద్యాలయంలోని పీజీ ప్రవేశాల కార్యాలయాన్ని సంప్రదించాలని బ్రహ్మాజీరావు పేర్కొన్నారు.

పరీక్షను పరిశీలిస్తున్న బ్రహ్మాజీరావు

23న ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష

ఏఎన్‌యు ఇంజనీరింగ్ కళాశాలలో డ్యూయల్ డిగ్రీ విధానంలో బీటెక్ కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ కోర్సులలో సెల్ఫ్ సపోర్టింగ్ కేటగిరి సీట్ల భర్తీకి ఈనెల 23న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రవేశాల సంచాలకులు ఆచార్య పి.బ్రహ్మాజీరావు తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని విశ్వవిద్యాలయంలోని తమ కార్యాలయంలో నేరుగా సంప్రదించి పొందవచ్చని బ్రహ్మాజీరావు పేర్కొన్నారు.

21న డిగ్రీ కళాశాలలు బంద్

ప్రజాశక్తి - మంగళగిరి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీపీ డీసీఎంఏ పిలుపుమేరకు ఈనెల 21వ తేదీన డిగ్రీ కళాశాలలు బంద్ నిర్వహిస్తున్నట్లుగా ప్రయివేటు కళాశాల యాజమాన్యం అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, నాగార్జున యూనివర్సిటీ యాజమాన్యం సంగం గౌరవాధ్యక్షులు వి.వి.ప్రసాద్ గురువారం తెలిపారు. డిగ్రీ అడ్మిషన్లు షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని, ప్రొఫెసర్ వెంకయ్య కమిటీ సిఫార్సులు మేరకు 2 మేజర్ అమలు చేయాలని, కొత్త కోర్సులకు అనుమతి మంజూరు, అలాగే ప్రస్తుత కోర్సుల మార్పునకు అనుమతి, డిగ్రీ కోర్సులు గాను వ్యయ పరమైన, న్యాయమైన, పారదర్శకమైన ప్రాథమిక ఫీజును నిర్ణయించాలని డిమాండ్స్‌తో డిగ్రీ కళాశాల బంద్ నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ సమస్యలపై విద్యాశాఖ మంత్రి, ఉన్నతాధికారులతో ఐదు నెలలుగా అనేక సార్లు విన్నపాలు చేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేకపోవడంతో బంద్‌కు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అప్పటికి సమస్యల పరిష్కారం కాకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని భావిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

విజ్ఞాన్స్ వర్సిటీకి రూ.58.27 లక్షల ప్రాజెక్ట్

ప్రజాశక్తి - గుంటూరు

ప్రొఫెసర్ చరణ్‌రాజను అభినందిస్తున్న లావు రత్తయ్య

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ లోని స్కూల్ ఆఫ్ బయో టెక్నాలజీ అండ్ ఫార్మా స్యూటికల్ సైన్సెస్ విభాగంలోని డిపార్ట్ మెంట్ ఆఫ్ బయో టెక్నాలజీ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఆర్. చరణ్‌రాజకు న్యూఢిల్లీలోని ఏఎన్ఆర్ఎఫ్- పీఎంఈసీఆర్‌జీ (అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రైమ్ మినిస్టర్స్ ఎర్లీ కెరియర్ రీసెర్చ్ గ్రాంట్) నుంచి రూ.58.27 లక్షల విలువైన ప్రాజెక్టు మంజూరైందని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. గురువారం వర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'స్టడీ ఆఫ్ యాంటీ లీష్మానియల్ యాక్టివిటీ ఆఫ్ బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఐసోలేటెడ్ ఫ్రమ్ సీడ్స్ ఆఫ్ కారికా పపాయా అగెన్స్ట్ లీష్మానియా డోనోవాని' అనే అంశంపై పరిశోధనకుగాను రాబోయే 3 సంవత్సరాలకు ప్రాజెక్ట్ గ్రాంటు మంజూరైందన్నారు. ఏఎన్ఆర్ఎఫ్ పీఎంఈసీఆర్‌జీ ప్రాజెక్ట్ గ్రాంట్ సాధించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఆర్. చరణ్‌రాజను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.